తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ బుధవారం 06-03-2024 పేజీల్-12

## హైకోర్టులో శ్రీనివాసగౌడ్‌కు
# చుక్కెదురు

హైదరాబాద్,మార్చి5:మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. తనకు 4 ప్లస్ 4 గన్ మెన్‌లను కేటాయించాలంటూ శ్రీనివాస్ గౌడ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. తనకు ప్రాణ హాని ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. శ్రీనివాస్ గౌడ్ వేసిన పిటిషన్ మంగళవారం విచారణకు రాగా... మాజీ మంత్రి అభ్యర్థనను ధర్మాసనం నిరాకరించింది. ప్రతి ఒక్కరికి ఈ విధంగా కేటాయించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. శ్రీనివాస్ గౌడ్‌కు గన్‌మెన్‌లు అవసరమో లేదో తెలపాలని డీజీపీకి హైకోర్టు ఆదేశించింది. కౌంటర్ దాఖలు చేయాలని డీజీపీని హైకోర్టు ఆదేశిస్తూ... తదుపరి విచారణను మార్చ్ 19కి వాయిదా వేసింది.

మిగతా 2లో..



## తన వారెవరూ ఎన్నికల్లో
# పోటీ చేయరు

### తమ్ముళ్ల రాజకీయ ప్రవేశ ప్రచారానికి రేవంత్ తెర
### అభివృద్ధి కోసం ఎవరు కలిసినా తప్పులేదు
### ఎమ్మెల్యేలు కలిస్తే రాజకీయాలు అల్లడం సరికాదు
### మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి
### సీఎం రేవంత్‌తో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె భేటీ

హైదరాబాద్,మార్చి5: పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ తమ్ముడు మహబూబ్‌నగర్ నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించి కీలక వ్యాఖ్యలు చేశారు. తన కుటుంబంలో ఎవరూ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయరని రేవంత్‌రెడ్డి అన్నారు. తమ వాళ్లెవరూ రాజకీయాల్లోకి రావడం కానీ, పోటీ చేయడం కానీ జరగదన్నారు. ఇదంతా బురదజల్లే ప్రచారంగా కొట్టి పారేశారు. తనను ఇతర పార్టీ ఎమ్మెల్యేలు కలవడంలో ఎలాంటి రాజకీయం లేదని తెలిపారు. సీఎంను ఎమ్మెల్యేలు కలిస్తే ఏదో జరుగుతున్నట్లుగా మాజీ సీఎం కేసీఆర్ చేశారని మండిపడ్డారు. మంగళవారం నాడు సచివాలయంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ... తమ ప్రభుత్వం ఎందుకు పడిపోతుందో విమర్శించే వారే చెప్పాలని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాని కేసీఆర్ ప్రతిపక్షనేత ఎలా అవుతారని నిలదీశారు. దేశానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ పెద్దన్న అవుతారన్నారు. కేసీఆర్ పాలనలో వందేళ్ల విధ్వంసం చేస్తే..వంద రోజుల్లో తమ ప్రభుత్వం

మిగతా 3లో..

## లక్షలాది మంది అర్హులకు
# అన్యాయం

### ఒక్క యూనిట్ ఎక్కువ వచ్చినా మొత్తం బిల్లు వసూలు
### బిల్లింగ్ వ్యవస్థలో మార్పులు చేయాలి
### సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు బహిరంగ లేఖ



హైదరాబాద్,మార్చి5:
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో 200 యూనిట్లలోపు విద్యుత్ వాడుకునే వినియోగదారులకు ఎలాంటి బిల్లు వసూలు చేయవద్దనే ప్రభుత్వ పథకంలో జరుగుతున్న పొరపాటు వల్ల లక్షలాది మంది అర్హులకు అన్యాయం జరుగుతుంది అని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కేవలం 200 యూనిట్ల వరకు వినియోగించిన వారికి అధికారులు జీరో బిల్లు ఇస్తున్నారు.. కానీ, ఒక్క యూనిట్ ఎక్కువ వచ్చినా సరే మొత్తం 201 యూనిట్లకు బిల్లు వసూలు చేస్తున్నారు అని పేర్కొన్నారు. వినియోగదారులు ప్రతీ రోజు పొద్దున లేచి తాము ఎంత కరెంటు కాలుస్తున్నాము? మీటర్ ఎంత తిరుగుతుంది? అనేది చూసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన మండిపడ్డారు. 200 యూనిట్లు దాటితే 200 యూనిట్ల వరకు అయ్యే భారాన్ని ప్రభుత్వమే భరించి.. మిగతా యూనిట్ల ధరను వినియోగదారుడు చెల్లించే విధంగా బిల్లింగ్ వ్యవస్థలో మార్పులు చేయాలని హరీశ్ రావు విన్నవించుకున్నారు.ఇక, తెలంగాణ రాష్ట్రంలో 90 లక్షల మంది తెల్లరేషన్ కార్డులుంటే.. ప్రభుత్వం కేవలం 30 లక్షల మందికి

మిగతా 3లో..

## డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి రాజీనామా

### సొంతపార్టీ డైరెక్టర్ల అవిశ్వాసంతో ఖంగుతిన్న నేత

నిజామాబాద్,మార్చి5: జిల్లా డీసీసీబీ చైర్మన్ పదవికి పోచారం భాస్కర్ రెడ్డి రాజీనామా చేశారు. సొంత పార్టీ డైరెక్టర్లే అవిశ్వాస తీర్మానం నోటీస్ ఇవ్వటంతో

మిగతా 2లో..



## అగ్నిప్రమాదంలో
# రైల్వేబోగీ దగ్ధం

ఖాజీపేట,మార్చి5:
కాజీపేట రైల్వే స్టేషన్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్టేషన్‌లోని ప్లాట్ ఫాంలకు దూరంగా ఉన్న పార్కింగ్ ట్రాక్‌లపై ఈ అగ్ని ప్రమాదం జరిగిందని రైల్వే పోలీసులు తెలిపారు. గూడ్స్ రైలులోని బొగ్గుకు నిప్పంటుకోవడంతో మంటలు ఎగిసిపడ్డట్లు తెలిపారు. క్షణాల వ్యవధిలోనే మంటలు చెలరేగి పక్కనే నిలిపి ఉంచిన ప్యాసింజర్ రైలుకు

మిగతా 2లో..



## మరో ఎంపి అభ్యర్థిని ప్రకటించిన బిఆర్ఎస్

మేయిన్ పేజీ తరువాయి..

నిర్ణయాన్ని ప్రకటించారు. 2019 ఎన్నికల్లో మన్నె శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ తరపున మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఎవరనేది ఇంకా నిర్ణయించలేదని కేసీఆర్ తెలిపారు. ముఖ్యులతో చర్చించి అభ్యర్థిని త్వరలోనే ప్రకటిస్తానని కేసీఆర్



స్పష్టం చేశారు. ఇక కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా వినోద్ కుమార్, పెద్దపల్లి అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, ఖమ్మం అభ్యర్థిగా నామా నాగేశ్వర్ రావు, మహబూబాబాద్ అభ్యర్థిగా మాలోత్ కవిత పేర్లను ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లా నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ బీఆర్ఎస్ ఎంపీగా అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్ రెడ్డిని ప్రకటించారు. అయితే ఇవాళ తెలంగాణ బీఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వయంగా కేసీఆర్ ను కలుసుకోవడంతో రాజకీయంగా మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

అయితే ఆర్ఎస్పీ నాగర్ కర్నూల్ జిల్లా ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగే అవకాశాన్నట్టు తెలుస్తోంది. త్వరలోనే ఈయన పేరును ప్రకటించే అవకాశాలున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీఎస్పీతో పొత్తు పెట్టుకోవడంతో తెలంగాణ రాజకీయాలు ఆసక్తిగా మారాయి. గత రెండురోజులుగా ఆయా పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ముఖ్యనేతలతో చర్చించి కేసీఆర్ నిర్ణయం తీసుకుంటున్నారు. ఈ నెల 12న ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభతో కరీంనగర్ నుండి లోక్ సభ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనుంది. చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటానికి శ్రీకారం చుట్టిన తర్వాత తన తొలి భారీ బహిరంగ సభను ఇక్కడే నిర్వహించడంతో కరీంనగర్ కు సెంటిమెంట్ ఉంది.

## డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి రాజీనామా

మొదటిపేజీ తరువాయి..



భాస్కర్ రెడ్డి రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. డీసీసీబీకి చెందిన మొత్తం 20 మంది డైరెక్టర్లలో 15 మంది అవిశ్వాస నోటీసులు ఇవ్వడంతో.. బీఆర్ఎస్ లో మరోసారి విభేదాలు బయటపడ్డాయి. భాస్కర్ రెడ్డి రాజీనామాను ఆమోదిస్తారా.. అవిశ్వాస పరీక్ష పెడతారా?.. అనే విషయంపై ఉత్కంఠ నెలకొంది. కాగా, తమను లెక్కచేయకుండా.. ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడంతోనే పోచారం భాస్కర్ రెడ్డి తీరుపై డైరెక్టర్లు అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఆయనపై అవిశ్వాసం తీర్మానానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇటీవల జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ బీఆర్ఎస్ కు రాజీనామా చేసి బీజేపీలో చేరడంతో.. బీఆర్ఎస్ తరుపు నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు భాస్కర్ రెడ్డి ప్రయత్నిస్తున్న క్రమంలో.. ఆయనపై సొంత పార్టీ డైరెక్టర్ల నుంచి వ్యతిరేకత రావడంతో భాస్కర్ రెడ్డికి షాక్ తగిలింది. మాజీ స్పీకర్ పోచారం తనయుడే భాస్కర్ రెడ్డి కావడంతో జిల్లా రాజకీయాల్లో ఉత్కంటకు తెరలేచింది.

# కాంగ్రెస్ పాలన రోజు రోజుకూ దిగజారి పోతోంది

మేయిన్ పేజీ తరువాయి..

మకోసమే పని చేసే ప్రభుత్వాలను దూరం చేసుకున్న సందర్భాలు చరిత్రలో ఉన్నాయని వివరించారు. తాము మోసపోయిన సంగతిని గ్రహించి ఆ తర్వాత కొద్దికాలం లోనే వాస్తవాలను తెలుసుకుని తిరిగి ఆదరించారని అన్నారు. ఇదే నేపథ్యంలో తాము గెలిపించిన కాంగ్రెస్ ప్రభుత్వం తాగునీరు సాగునీరు కరెంటు వంటి కనీస అవసరాలను తీర్చలేక పోవడం తో తెలంగాణ ప్రజలు విస్మయం చెందుతున్నారని తెలిపారు. తమకు కొత్తగా ఇచ్చే తెలివి లేకున్నా గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన పథకాలను కూడా కొనసాగించలేక తన పాలనలోని డొల్ల తనాన్ని స్వయంగా కాంగ్రెస్ పార్టీ బయటేసుకుంటు ప్రజల్లో అభాసుపాలవుతున్నదని అన్నారు. గెలుపు ఓటములు సహజమని ప్రజా క్షేత్రం లో వుంటూ వారితో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి పోరాడాలని నాయకులకు స్పష్టం చేశారు. నాటి ఉద్యమకాలం నుంచీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తున్నదని అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజాదరణ పొందాలని పిలుపునిచ్చారు. తాను పాలమూరు ఎంపీగానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించానని గుర్తు చేసారు. ఎంతో ఘనంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను పాలమూరులో అమలుచేసినామన్నారు. పాలమూరు నీటిగోసను తీర్చేందుకు , ఉద్యమ సారధిగా తాను చేసిన పోరాటాలను., నాటినుంచి కరువుకోరల్లో చిక్కుకున్న ఉమ్మడి పాలమూరు జిల్లాను బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిన విధానాన్ని ఈ సందర్భంగా కేసీఆర్ వివరించారు. నీళ్లు లేక సాగులేక నాడు బండలా ఉన్న పాలమూరును సస్యశ్యామలం చేసి పచ్చని పంటలతో ధాన్య రాసులతో బంగారి కొండలా అభివృద్ధి చేశామన్నారు. నాటి కాంగ్రెస్ సహా ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నిలబడిపోయిన పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయడమే కాకుండా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించుకున్నామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన పథకాలను అభివృద్ధి పనులను ఆటంకపరచడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలను తీసుకుంటున్నదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన ఎత్తి పోతల పథకం ద్వారానే కొడంగల్ కు పుష్కలంగా సాగునీటిని తరలించవచ్చని అట్లా కాకుండా ఉన్నదాన్ని తీసేసి కొడంగల్లుకు లిఫ్ట్ ను మార్చడం సరియైన నిర్ణయం కాదని కేసీఆర్ అన్నారు. ఇటువంటి అనేక అనాలోచిత నిర్ణయాలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన సమాధానం చెప్తారని అన్నారు. "ఎప్పుడు సంపద కలిగిన %ా%" చేసిన మేలునుమరిచి కేవలం తమ స్వార్థం తో పార్టీని వీడుతున్న వారిని పట్టించుకోనవసరం లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. " ఎప్పుడు సంపద కలిగిన అప్పుడు బంధువులు వత్తురు" అనే సుమతి శతకాన్ని ఉదహరించిన అధినేత, కష్టకాలంలో ప్రజలతో నిలిచినవారే నిజమైన ప్రజా నాయకులని అన్నారు. పోయేవాళ్లగురుంచి ఆలోచించకుండా అందరమూ కలిసికట్టుగా ప్రజా సమస్యలమీద పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. " కష్టకాలం లో వాళ్ళ స్వార్థాన్ని వాళ్ళ చూసుకుంటూ వెళ్లిపోతున్న అవకాశ వాదులకు తిరిగి భవిష్యత్తులో సందివ్వకూడదు సార్" అంటూ ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న నేతలు చేసిన సూచనకు సానుకూలంగా స్పందించిన అధినేత, అటువంటి వారిని తిరిగి ఆదరించబోమని స్పష్టం చేసారు.

# గులాబీతోటలో చేరిన ఏనుగు

మేయిన్ పేజీ తరువాయి..

పెట్టుకోవాలని నిర్ణయంచుకున్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాగర్ కర్నూలు నుంచి ఉమ్మడి ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో తెలంగాణలో త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ పార్టీల మధ్య పొత్తు కుదిరింది. మంగళవారం నాడు రాష్ట్ర బీఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి చర్చించారు. ఈ భేటీలో భాగంగా పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తుపై నిశితంగా చర్చించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేయాలని బీఎస్పీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. ఎన్నికల నేపథ్యంలో ఇందుకు సంబంధించి సూత్రప్రాయ నిర్ణయం తీసుకున్నట్టు ఇరు పార్టీల అధ్యక్షులు ప్రకటించారు. విధి విధానాలు త్వరలో ఖరారు కానున్నాయని ఇరు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో భేటీ ముగిసిన అనంతరం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. బీఎస్పీతో గౌరవప్రదమైన పొత్తు ఉంటుందని కేసీఆర్ స్పష్టం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. బీఎస్పీ హైకమాండ్‌తో మాట్లాడి అనుమతి తీసుకున్నారు. ఆ తర్వాత బీఆర్ఎస్, బీఎస్పీ కలిపి పని చేయాలని నిర్ణయించామన్నారు. సీట్ల సర్దుబాటు, పొత్తు విధివిధానాలతో పాటు మిగతా విషయాలన్ని రేపు, ఎల్లుండి ప్రకటిస్తాం అని కెసిఆర్ తెలిపారు. కొన్ని సీట్లలో వారు, మేం కొన్ని సీట్లలో పోటీ చేస్తాం. నాగర్‌కర్నూల్ నుంచి ప్రవీణ్ కుమార్ పోటీ చేస్తారా..? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. పెద్దపల్లి నుంచి పోటీ చేయొద్దా..? రాష్ట్ర అధ్యక్షుడు కదా.. వరంగల్ నుంచి కూడా పోటీ చేయొచ్చు. జనరల్ సీట్లలో కూడా పోటీ చేయొచ్చు అని కేసీఆర్ తెలిపారు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీతో కలిసి పని చేయాలని నిర్ణయించు కున్నామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో భేటీ తర్వాత కేసీఆర్ ప్రకటించారు. బుధవారం బీఎస్పీ చీఫ్ మాయావతితో మాట్లాడతానని తెలిపారు. పొత్తు విధి విధానాలను త్వరలోనే ఖరారు చేస్తామని బీఎస్పీకి కొన్ని సీట్లను కేటాయిస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీతో తెలంగాణకు ముప్పు ఏర్పడిందని.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రాజ్యాంగానికి ఈ రెండు పార్టీలు తూట్లు పొడుస్తున్నాయన్నారు. వీటి నుంచి తెలంగాణ ను కాపాడుకోవడానికే పొత్తులు పెట్టుకున్నామని.. అన్ని విషయాలు త్వరలోనే తెలియ చేస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండింటినీ దేశంలో కట్టడి చేయాల్సిన అవసరం ఉందని.. మా స్నేహం తెలంగాణను పూర్తిగా మారుస్తుందని ప్రవీణ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. నాలుగు నెలలు కాకముందే కాంగ్రెస్ పై వ్యతిరేకత వచ్చిందన్నారు. ఐపీఎస్ ఉద్యోగానికి వాలంటరీ రిటైర్మెంట్ ఇచ్చి రాజకీయాల్లోకి వచ్చిన ప్రవీణ్ కుమార్ బీఎస్పీ చీఫ్ గా బాధ్యతలు తీసుకుని విస్తృతంగా పర్యటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో వీలైనంత వరకూ గట్టి అభ్యర్థులనే నిలబెట్టారు. తను జనరల్ నియోజకవర్గం అయిన సిర్పూర్ కాగజ్ నగర్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు.

ఒక్క ఎమ్మెల్యే కూడా బీఎస్పీ తరపు నుంచి నెగ్గలేదు. దీంతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ భవిష్యత్ పై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ పొత్తు ప్రతిపాదన తెరపైకి వచ్చింది. రెండు పార్టీలకు ఉభయతారకంగా ఉంటుందన్న అభిప్రాయంతో ముందడుగు వేసినట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ పొత్తులకు వ్యతిరేకం. గతంలో కమ్యూనిస్టులతో పొత్తులు పెట్టుకుంటామని మాట ఇచ్చినా చివరికి హ్యాండిచ్చారు. ఒక్క మజ్లిస్ పార్టీతో మాత్రమే.. తెర వెనుక సహకారం ఉండేది. ఇప్పుడు మజ్లిస్ కూడా దూరమయింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి వలసలు పెరిగాయి. సిట్టింగ్ ఎంపీలు పార్టీ మారుతున్నారు. బీఎస్పీతో పొత్తులు పెట్టుకోవడం మంచిదన్న అభిప్రాయానికి కేసీఆర్ వచ్చారు. ఎన్ని స్థానాలు కేటాయిస్తారన్నది రెండు, మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## అగ్నిప్రమాదంలో రైల్వేబోగీ దగ్ధం

మొదటిపేజీ తరువాయి..

అంటుకున్నాయని.. దీంతో పలు బోగీలు మంటల్లో కాలిపోయాయని తెలిపారు. ఈ ప్రమాదంతో భయాందోళనకు గురైన ప్రయాణికులు స్టేషన్ నుంచి బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## పెద్దన్న అని ఎందుకన్నారో ఆయన్నే అడగండి

### సిఎం రేవంత్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి

హైదరాబాద్,మార్చి5: ప్రధాని నరేంద్ర మోదీని.. సీఎం రేవంత్ రెడ్డి పెద్దన్న అని ఎందుకన్నారో.. వెళ్లి ఆయన్నే అడగండి అంటూ బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోదీని.. సీఎం రేవంత్ రెడ్డి పెద్దన్న అన్నంత మాత్రాన కాంగ్రెస్, బీజేపీ ఒక్కటి అయినట్లా? అంటూ ప్రశ్నించారు. పెద్దన్న అని రేవంత్ రెడ్డి అనడంపై విపక్షాలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని... అది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన అంశమని చెప్పారు. తెలంగాణలో ప్రధాని మోదీ సభలు సూపర్ సక్సెస్ అయ్యాయని కిషన్ రెడ్డి చెప్పారు. మ్యానిఫెస్టో కోసం రేపటి నుంచి సలహాలు స్వీకరిస్తామన్నారు. ఆరు గ్యారంటీల అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర ఎలాంటి క్లారిటీ లేదని తెలిపారు. ఆ గ్యారెంటీలు కేవలం పేపర్‌కే పరిమితమయ్యాయని చెప్పారు. వెంటనే ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలకు క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే 2లక్షల రుణమాఫీ, 4వేల పెన్షన్‌పై ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ప్రజలతో కలసి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే కార్యక్రమాన్ని మెదలుపెట్టనున్నట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారు.



## తన వారెవరూ ఎన్నికల్లో
# పోటీ చేయరు

మొదటిపేజీ తరువాయి..

పట్టాలెక్కించే ప్రయత్నం చేస్తుందని అన్నారు.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన మిత్రుడేనని.. బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుంటే ఏమి కాదన్నారు. తమ ప్రభుత్వ పరిపాలన రిఫరెండంగా పార్లమెంట్ ఎన్నికలకు వెళ్తామని చెప్పారు. 14కు పైగా ఎంపీ సీట్లు గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణలో పోటీ చేస్తే రాష్ట్ర గౌరవం పెరుగుతుందని చెప్పారు. కాళేశ్వరంపై ఫైనల్‌గా ఎన్డీఎస్ఏ చెప్పిందే రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రోజుకు రెండున్నర కోట్ల ఇసుక ఆదాయం పెరిగిందని అన్నారు. జీఎస్టీ రూ.500 కోట్ల ఆదాయం పెరిగిందని చెప్పారు. ఎల్ఆర్ఎస్‌పై అధికారుల నివేదిక వచ్చాక స్పష్టత ఇస్తామని చెప్పారు. సీఎంఆర్ఎఫ్‌పై ఇంటర్నల్ ఆడిట్ జరుగుతుందని.. రిపోర్టును బట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్యాక్స్ పేయర్స్‌కు రైతు బంధు ఎందుకు.. వ్యవసాయం చేసే వారికే రైతు బంధు కావాలని అన్నారు. రైతుబంధుపై తెలంగాణ అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అన్ని ప్రైవేటు యూనివర్సిటీలపై విచారణ జరుపుతామని చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్ రోజంతా ధర్నా చేయాలన్నారు. ప్రణీత్ రావు వ్యవహారంపై సమగ్ర విచారణ జరుగుతుందని తెలిపారు. జీవో 3 పై కోర్టు ఆదేశాలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యే కాలె యాదయ్య, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని కాలె యాదయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ కు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. తన నియోజకవర్గం అభివృద్ధిపై సీఎం రేవంత్ తో ఆయన చర్చించినట్లు తెలుస్తోంది. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి ఆయన సచివాలయానికి వచ్చారు. ఇటీవల భద్రాచలం బిఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు రేవంత్ రెడ్డిని కుటుంబ సమేతంగా కలిశారు. వీరితోపాటు సీఎం రేవంత్ ను కలిసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో సునిత లక్ష్మారెడ్డి, మాణిక్ రావు, గూడెం మహిపాల్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్ లు ఉన్నారు. దీంతో వీరంతా బిఆర్ఎస్ రాజీనామా చేసి త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు ప్రచారం కూడా జరిగిన సంగతి తెలిసిందే.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకుపోవాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,మార్చి5:సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిక్ విలేజ్ లో దోబీఘాట్ ప్రాంగణంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. అనంతరం మడ్ ఫోర్ట్ దోబీఘాట్ ఫేజ్ –2లో మోడర్న్ మెకనైజ్డ్ లాండ్రీ యూనిట్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కంటోన్మెంట్ కాంగ్రెస్ ఇంఛార్జ్ వెన్నెల గద్దర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకుపోవాలన్నారు. మనలో మనకు ఐక్యత వచ్చి సంఘ జీవులుగా సంఘాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేసినపుడే ప్రభుత్వాలు స్పందిస్తాయన్నారు. హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదం పార్టీలో 30 సంవత్సరాలుగా ఉండడంతో మంత్రిని చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నన్ను హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రిగా నియమించారని చెప్పుకొచ్చారు. కుల వృత్తులు మారుతున్నాయి.. అందుకే సాంకేతికతకు అనుగుణంగా మారాలన్నారు. బలహీన వర్గాల శాఖ తరఫున 119 మంది ఎమ్మెల్యేలు, మండలి సభ్యులు, లోక్ సభ, రాజ్యసభ సభ్యుల నిధులతో ఒక్కొక్కరు ఒక్కో మండలంలో దోబీఘాట్ నిర్మించాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.ప్రకృతిలో వచ్చే కల్లుని పెద్ద పెద్ద హోటల్ లో అమ్మేలా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణులకు మంగలి షాపులు, ఇతర కుల వృత్తులు మోడర్న్ గా మారాలి.. ప్రభుత్వ ఆదేశాలను క్షేత్ర స్థాయిలో మరింత ముందుకు తీసుకుపోవాలి అని పిలుపునిచ్చారు. నాయి బ్రాహ్మణులకు, రజకులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ బిల్లు ప్రభుత్వం ఇస్తది ఎవరు కనెక్షన్లు కట్ చేయవద్దని ఆదేశాలు ఇచ్చాం.. ఖజానా ఖాళీ అయింది, ఆ గల్లా నిండలంటే టైం పడుతుంది అని తెలిపారు. 500 రూపాయలకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నాం.. బలహీన వర్గాల ఉన్నతికి కుల గణన తీర్మానాన్ని శాసనసభలో ప్రవేశపెట్టామని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## జిహెచ్ఎంసిలో బర్త్‌సర్టిఫికెట్ల దందా

### చర్యలు లేకపోవడంతో కేటుగాళ్ల మాయ

హైదరాబాద్,మార్చి5: తెలంగాణలో మరో స్కామ్ వెలుగులోకి వచ్చింది. బల్దియాలో బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్స్ స్కాం బయటపడింది. నాన్ అవెలబులిటి సర్టిఫికెట్ లేకుండానే బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లను ఫలక్‌నుమా సర్కిల్ అధికారులు జారీ చేసిన వైనం వెలుగు చూసింది. నాన్ అవెలబులిటి సమాచారం రికార్డులలో లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గతేడాది నవంబర్ నుంచి ఇప్పటి వరకు ఇదే సర్కిల్ నుంచి 80 సర్టిఫికెట్స్ జారీ అయినట్లు తెలుస్తోంది. ఖైరతాబాద్, సికింద్రాబాద్, చార్మినార్, గోషామహల్ సర్కిల్స్‌లోనూ దందా జోరుగా సాగింది. 1998లో జన్మించిన వ్యక్తికి నవంబర్‌లో నాన్ అవెలబులిటి కింద సర్టిఫికెట్ జారీ అయ్యింది. ఈ సర్టిఫికెట్లను ఆధార్, ఓటర్ ఐడీ, పాస్ పోర్ట్, లాండ్ రిజిస్ట్రేషన్‌లకు ఘరానా మోసగాళ్లు వాడుతున్నట్లు బయటపడింది. గత కమిషనర్ లోకేష్ కుమార్ హయాంలో దాదాపు 36 వేల ఫేక్ బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్స్ రద్దు అయ్యాయి. ఇప్పటి వరకు దానిపై ఎలాంటి చర్యలు లేకపోవడంతో కేటుగాళ్లు రెచ్చిపోయారు. ఉన్నతాధికారుల అండదండలతోనే దందా నడుస్తున్నట్లు సమాచారం. సమస్యను బట్టి డబ్బులు వసూలు చేయడం జరుగుతోంది. ఒక్కో సర్కిల్ నుండి రూ.3 లక్షలు, ఆదాయం ఎక్కువ ఉన్న సర్కిల్‌లో ఐదు లక్షలు నెలసరి ఆదాయం వసూలు అవుతున్న పరిస్థితి. సర్కిల్‌లో ఏఎంఒహెచ్ లేని చోట డిప్యూటీ ఈఈలను అధికారులు నియమించారు. అయితే ఇలాంటి ప్లేస్‌లో ఏఎంఓ/ రిజిస్ట్రార్లు బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్స్ జారీ అయ్యాయి. సీఎంఒహెచ్‌పై ఇప్పటికే తీవ్రమైన అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఆమె దగ్గర పని చేస్తున్న మహిళా ఉద్యోగులు సీఎమ్ఒహెచ్ తమను వేధిస్తున్నారని మేయర్‌కు ఫిర్యాదు కూడా చేశారు. మొన్ననే నకిలీ ఫింగర్ ప్రింట్స్‌తో 84 లక్షల రూపాయలను కాజేసిన కేటుగాళ్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే.




## లక్షలాది మంది అర్హులకు
# అన్యాయం

మొదటిపేజీ తరువాయి..

మాత్రమే ఈ పథకాన్ని అమలు చేస్తుందని హరీశ్ రావు అన్నారు. మిగతా 60 లక్షల మందికి తీవ్ర అన్యాయం జరుగుతుంది.. హైదరాబాద్ నగరంలో కూడా 30 లక్షల మంది పేదలుంటే, కేవలం 10 లక్షల మందికే పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.. కేవలం మూడో వంతు పేదలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది.. రెండు వంతుల పేదలను విస్మరిస్తున్నారు.. ఇది సరైంది కాదు అని ఆయన పేర్కొన్నారు. ఇక ఒక రేషన్ కార్డు కింద ఒక కుటుంబాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకుంటున్నారు.. ఒక రేషన్ కార్డులో పేర్లున్న వారు రెండు మూడు కుటుంబాలుగా కూడా విడిపోయి బతుకుతున్నారు అని హరీశ్ రావు వెల్లడించారు.ఒకే ఇంట్లో వేర్వేరు పోర్షన్లలో వేర్వేరు అంతస్తుల్లో ఉంటున్నారు.. కానీ, ప్రభుత్వం వారందరినీ ఒకే కుటుంబంగా లెక్క కట్టి ఒక్కరికే పథకం వర్తింప చేస్తుంది అని హరీశ్ రావు అన్నారు. ఇది కూడా సరైన పద్ధతి కాదు.. ఎన్ని కుటుంబాలుంటే అన్ని కుటుంబాలకు ఈ పథకాన్ని వర్తింప చేయాలి.. నిజమైన పేదలకు న్యాయం చేయడమే మీ ప్రభుత్వ లక్ష్యమైతే.. మొత్తం 90 లక్షల పేద కుటుంబాలకు లబ్ధి కలిగేలా చేయాలి.. అలా చేయని పక్షంలో ఈ పథకం కేవలం నామమాత్రంగానే మిగిలిపోతుందన్నారు. హామీల అమలుకు ప్రభుత్వమే తూట్లు పొడిచినట్లు అవుతుందనే విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాము.. నిజంగా పేదలకు సాయం చేయాలనే చిత్తశుద్ధి మీకుంటే.. వెంటనేపై మూడు విషయాల్లో తక్షణం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## టానిక్ లిక్కర్ గ్రూప్స్‌కు ప్రత్యేక వెసులుబాటు

### జీఎస్టీ అధికారుల తనిఖీల్లో గుర్తింపు

హైదరాబాద్,మార్చి5: నగరంలో గత రెండు రోజుల నుంచి జీఎస్టీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఈ తనిఖీల్లో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.




ఏ మద్యం షాపునకు లేని వెసులుబాటు టానిక్ లిక్కర్ గ్రూప్స్‌కు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం టానిక్ గ్రూప్స్‌కు ఏ4 ఎలైట్ కింద లైసెన్స్ జారీ చేసింది. రాష్ట్రంలో ఎక్కడా లేని ఎలైట్ అనుమతులు కేవలం టానిక్ బ్రాండ్‌కు గత ప్రభుత్వంలో అధికారులు కేటాయించారు. ఇది ఎక్సైజ్ పాలసీకి విరుద్ధంగా ఉ ఒదని అధికారులు చెబుతున్నారు. ముందుగా పాలసీలో ఇలాంటి అనుమతి నోట్ఫై చేయలేదని పలువురు వైన్ షాప్ నిర్వాహకులు వాదనను వినిపిస్తున్నారు. అయితే ప్రస్తుతం నగరంలో టానిక్ లిక్కర్ గ్రూప్స్‌కు 11 ఫ్రాంచైజీలు ఉన్నాయి. క్యూ బై టానిక్ పేరుతో సదరు సంస్థ మద్యం విక్రయాలు చేస్తోంది. ప్రత్యేక అనుమతులు టానిక్ గ్రూప్స్‌కు ఉన్నట్టు గుర్తించి జీఎస్టీ అధికారులు సోదాల్లో కంగుతిన్నారు. జీఎస్టీ అధికారుల తనిఖీల్లో టానిక్ గ్రూప్స్‌కు సంబంధించి సంచలన విషయాలు బయటపడుతున్నాయి. 11 క్యూ టానిక్ సిండికేట్లను అనిత్ రెడ్డి, అఖిల్ రెడ్డి అనే వ్యక్తులు నడిపించినట్లు అధికారులు గుర్తించారు. టానిక్ లిక్కర్ గ్రూప్స్ సిండికేట్‌కు సంబంధించి బోడుప్పల్, గచ్చిబౌలి, మాదాపూర్‌లో ముగ్గురు ఉన్నతాధికారుల కుటుంబ సభ్యుల పాత్ర ఉన్నట్లు గుర్తించారు. మాజీ సీఎంవో అధికారి భూపాల్ రెడ్డి కుమారుడు అభినయ్ రెడ్డి, ఎక్సైజ్ ఉన్నతాధికారి కూతురు, మరో అడిషనల్ ఎస్పీ కూతురు ప్రియాంక రెడ్డిలకు టానిక్ లిక్కర్ గ్రూప్స్ సిండికేట్‌లో భాగస్వామ్యం ఉన్నట్లు జీఎస్టీ అధికారులు గుర్తించారు.

## ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోండి

### ప్రజాభవన్‌కు తరలివచ్చిన డీఎస్సీ అభ్యర్థులు

హైదరాబాద్,మార్చి5: డీఎస్సీ 2008 బాధితులు ప్రజా భవన్‌కు భారీగా తరలివచ్చారు. తమకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలంటూ బాధితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం నలుమూలల నుండి సుమారు 300 మందికి పైగా అభ్యర్థులు తరలివచ్చారు.తమకు ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని, గతంలో సీఎం రేవంత్ రెడ్డి కూడా తమకు హామీ ఇచ్చారని బాధితులు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలలలోపే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చి వారి జీవితాల్లో వెలుగు నింపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. డీఎస్సీ 2008కి చెందిన వెయ్యి మంది బాధితుల 15 ఏళ్ల కన్నీళ్లను తుడవాలని అభ్యర్థులు కోరారు. ఈ అంశంపై సీఎం రేవంత్ తక్షణమే స్పందించి తమకు న్యాయం చేయాలని వారు విన్నవించారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి సోదరుడు కృష్ణారెడ్డి



**కోడంగల్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు కృష్ణారెడ్డి కోడంగల్ మండలము రుద్రార%శీ% గ్రామంలోని శ్రీరామ కాలనీ వాసులకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం సీసీ రోడ్లు, కరెంట్ ట్రాన్స్ఫార్మర్ తోబాటు తాగునీటి సమస్య తదితర సమస్యలను తీర్చి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి సోదరుడు కృష్ణారెడ్డికి శ్రీరామ కాలనీవాసులు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. శ్రీరామ కాలనీ ఆదర్శ కాలనీగా మారడానికి రుద్రారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్. ఆనంద్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, టీ. సాయిలు , గోపాల్ రెడ్డి, అంబయ్య గౌడ్ , తదితర నాయకులు ప్రత్యేక చొరవ తీసుకుని పనులు పూర్తి చేయించడంతో వారందరికీ కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేశారు.

## రెండు గ్రామాల ప్రధాన సమస్యకు పరిష్కారం చూపిన పంచాయతీ కార్యదర్శులు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 5 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని మందిపాల్ మరియు చౌడపూర్ జంట గ్రామాల మధ్య ఉన్న మురికి నీటి కాలువ సమస్యను ఇరు గ్రామాల సర్పంచులుకు ఎన్ని మార్లు మొరపెట్టుకున్న మాకెందుకులే ఈ సమస్య అన్నట్టు చూసి చూడనట్టు ఉండి చుట్టుముట్టు ఉన్న ప్రజలను మురికి నీటిలో ఇబ్బందులకు గురి చేస్తూ ఉండడంతో ప్రజలు మనోవేదనకు గురై వివిధ పత్రికలలో ప్రచురించడంతో అట్టి కథనానికి స్పందించిన ఇరు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రాజిరెడ్డి,స్వరూప స్వయంగా వారే చూసి ఇట్టి సమస్యను ఇరువురం పరిష్కరిద్దామని అండర్ డ్రైనేజ్ పైపులు తెప్పించి పరిష్కరించడం జరిగింది.రోడ్డుకు చుట్టుముట్టు ఉన్న చౌడాపూర్ మరియు మందిపాల్ గ్రామ ప్రజలు మా సమస్యను పరిష్కరించి ఇలాంటి మంచి పనులు చేయడం పట్ల వారిని అభినందించడం జరిగింది.

## కన్మన్ కాల్వ గ్రామంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**చౌడాపూర్ మండల్ ( ప్రజా జ్యోతి) మార్చ్ 5 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కన్మన్ కాల్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులై స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులై ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు దానం రమేష్ చేతుల మీదగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయులు మంజులత,సల్మా బేగం,హన్మయ్య, శంకర్,అంగన్వాడి టీచర్ జయమ్మ,శిక్షణ ఫౌండేషన్ సంస్థకు చెందిన నవత,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వ్యవసాయ శాఖ ఏవో బాలాజీ ప్రసాద్‌ను సస్పెండ్ చేసిన కమిషనర్



**కొడంగల్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి న్యూస్ ::** నకిలీ ధ్రువపత్రాలతో వ్యవసాయ శాఖ లో ఏవో గా ఉద్యోగం సంపాదించుకొని ఉద్యోగం చేస్తున్న బాలాజీ ప్రసాద్ కొడంగల్ మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో గా దాదాపు పది పన్నెండు సంవత్సరాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఏవో బాలాజీ ప్రసాద్ కొడంగల్ వ్యవసాయ శాఖలో అన్ని తానై చక్రం తిప్పుతూ అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతూ పై అధికారులను కూడా మేనేజ్ చేస్తూ చక్రం తిప్పిన ఏవో బాలాజీ ప్రసాద్ పై గతంలో ఎన్నో పర్యాయాలు అవినీతికి పాల్పడుతున్నాడు అన్న కథనాలు వెలువడిన పై అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం . ఎట్టకేలకు నకిలీ ధ్రువపత్రాల కేసులో వ్యవసాయ శాఖ కమిషనర్ ఏవో బాలాజీ ప్రసాద్ ని సస్పెండ్ చేయడం కొసమెరుపు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి మూడు రోజులు జైలు శిక్ష

ఎస్ఐ రమేష్



**బషీరాబాద్ మార్చి 05 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం ఇందర్చేడ్ గ్రామానికి చెందిన జట్టు యాదప్ప తండ్రి అంజిలప్ప డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మూడు రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందని, ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాలు ప్రకారం మద్యం తాగి వాహనాన్ని నడుపుతూ పట్టుబడినాడు. వాహనాన్ని సీజ్ చేసి మంగళవారం రోజు సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఎన్ అశోక్ తాండూర్ వారి ముందు హాజరుపరచగా, జడ్జి మూడు రోజులు పరిగి సబ్ జైలుకు రిమాండ్ చేశారు. డ్రంకన్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఇకపైన ఊసలు లెక్కపట్టవలసిందని మందుబాబులకు బషీరాబాద్ ఎస్ఐ రమేష్ కుమార్ అన్నారు.

## వ్యక్తి అదృశ్యం



**బషీరాబాద్ మార్చి 05 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నవల్గా గ్రామానికి చెందిన డి,నర్సింలు తండ్రి రాములు, వయసు 60 సంవత్సరాలు కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం 18 ఫిబ్రవరి తారీకు నుండి ఇంటి నుండి వెళ్లిపోయాడు ఇక ఇంటికి తిరిగి రాలేకపోవడంతో అక్కడక్కడ చుట్టూ గ్రామాలు తిరిగిన బంధువుల కుటుంబ సభ్యుల దగ్గర వెతికి చూసిన ఆచూకీ దొరకలేదు, కాబట్టి ఎక్కడైనా కనబడితే 9110578974 నెంబర్ కు ఫోన్ చేసి తెలుపగలరని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జైలుకే

– రెండు రోజుల జైలు శిక్ష విధించిన మున్సిఫ్ కోర్టు

– వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ సంతోష్ కుమార్

**తాండూర్ మార్చ్ 5 ప్రజా జ్యోతి :-** మద్యం సేవించి వాహనాలు నడిపిస్తే జైలు శిక్ష తప్పదని తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్ హెచ్చరించారు. సోమవారం రోజు తాండూరు పట్టణం రైల్వే స్టేషన్ సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పట్టుబడిన ఆటో డ్రైవర్ మహ్మద్ ఇంతియాజ్ పై కేసు నమోదు చేసిన పట్టణం పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా కేసును పరిశీలించిన తాండూర్ మున్సిఫ్ కోర్ట్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ నామాల అశోక్ అట్టి వ్యక్తికి రూ 1000 రూపాయల జరిమానాతో పాటు రెండు రోజుల పాటు జైలు శిక్ష, విధించినట్లు చెప్పారు. అలాగే మరో 4 గురు వ్యక్తులలో ఒక్కొక్కరికి రూ 1500 రూపాయల జరిమానా విధించారని వెల్లడించారు.ఈ సందర్భంగా తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలు శిక్ష తప్పదనని హెచ్చరించారు . కోర్టు జరిమన విధించిన వారిలో లక్ష్మణ్ ,పండరి, ఎండీ ఇంతియాజ్, షేక్ నిజాం లు ఉన్నట్లు పేర్కొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత అధికారులదే



**దోమ, మార్చి 5 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా బురుజు నేలమట్టం కావడం,దానికి వెళ్ళే 12 ఫీట్ల రహదారి తీర్మానం లో ఉన్న వదలకుండా కబ్జాకు గురికావడం అదేవిధంగా గ్రామ కంఠం భూమిలో ఇండ్ల నిర్మాణం పై ఇటీవల గ్రామస్తులు కలెక్టర్ దృష్టి కి తీసుకెళ్ళడంతో వారి ఆదేశాల మేరకు మంగళవారం నాడు డిఎల్పి సంధ్యారాణి ఐనాపూర్ గ్రామాన్ని సందర్శించి దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదికలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ బురుజు నేలమట్టం,ఇండ్ల నిర్మాణంపై భూమికి,ఇంటికి సంబంధించిన ఎలాంటి పత్రాలు ఉన్న ఇరువర్గాలవారు పంచాయతి కార్యదర్శికి అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎం పీ ఓ, పంచాయతీ కార్యదర్శి,దోమ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకల గోవర్ధన్, బాబయ్య,గురుక్క రాములు, జనార్దన్ గౌడ్,రవిగౌడ్,సుభాన్ చాకలి అంజయ్య,నల్ల శ్రీశైలం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మైల్వార్ గ్రామాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసిన డీఎల్పీఓ



**బషీరాబాద్ మార్చి 05 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామాని మంగళవారం రోజు డిఎల్ పిఒ శంకర్ నాయక్, గ్రామ పంచాయతీని ఆకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది. గ్రామపంచాయతీ రికార్డులను పరిశుద్ధ కార్యక్రమాలు, నర్సరీ, వివాదాస్పద స్థలం గురించి, తెలుసుకోవడం జరిగింది వారి వెంట ఎనర్జీ ఎస్ అధికారులు, గ్రామ సెక్రెటరీ, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కార్మికుడు మృతి

– మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

– ఎంపిటిసి శాంతయ్య



**తాండూర్ మార్చ్ 5 ప్రజా జ్యోతి :-** గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ కార్మికుడు మృతి చెందిన ఘటన మంగళవారం రోజు చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తాండూరు మండలం అంతారం గ్రామానికి చెందిన కేసి నర్సింలు (కురువ) గ్రామ సమీపంలోని గౌరీ నాయుడుకు చెందిన పాలిష్ యూనిట్లలో కార్మికుడిగా పని చేస్తున్నాడు మంగళవారం నాడు రోజు మాదిరిగానే పాలీష్ యూనిట్లో పని చేసేందుకు మృతుడు కుర్వ నర్సింలు ఇంటి నుంచి బయలు దేరి కోటిపల్లి ప్రధాన రోడ్డు మార్గంలో కాలినడకన వెళు తుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో రోడ్డుపై రక్తపు మడుగులో అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు చెప్పారు. అదే రోడ్డుపై వెళ్తున్న మైనార్టీకి చెందిన ఓ వ్యక్తి నమాజ్ కోసం వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు గుర్తించి ప్రమాదానికి గురైన వాహనాన్ని పట్టుకునేందుకు వెంబడించిన ఫలితం లేకపోయిందని చెప్పారు. కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోయిన కేసి నాగమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అంతారం ఎంపిటిసి శాంతయ్య డిమాండ్ చేశారు.

## జెడ్పిహెచ్ఎస్ కాంప్లెక్స్‌లో క్విజ్ పోటీలు



**పరిగి, మార్చి 05: (ప్రజా జ్యోతి)** పరిగి మండలంలోని జెడ్పిహెచ్ఎస్ రూపాన్పేట్ కాంప్లెక్స్ లో మంగళవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటిలలో పరిగి మండలం నుండి ఆరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో యంపిపియస్ రూపాన్పేట్, యంపి పియస్ గడిసింగాపుర్, యంపిపియస్ సాలిప్పలబాట తాండ, యంపిపియస్ నస్కల్, యంపిపియస్ బాలికల పరిగి, యంపిపియస్ సుల్తాన్ పూర్ నుండి విద్యార్థులు క్విజ్ పోటీలో పాలుపంచుకున్నారు. ఇందులో భాగంగా రూపాన్పేట్ ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు జనరల్ నాలెడ్జ పెంపొందించడానికి క్విజ్ పోటీలు చాల ఉపయోగపడుతాయని, దీనిలో పాల్గొనుటకు ప్రతి ఒక్కరూ ఉత్సహం చూపుతాయని అన్నారు. అదేవిధంగా ఈ పోటీలు నిర్వహించిన శిక్షణ ఫౌండేషన్ కు అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి శ్రీనివాస్, ఉపాధ్యాయులు నాగరాజ్, పాఠశాల మెంటర్స్ శమంత, మల్లేశం రమేష్ అందరూ కలిసి ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విజయం సాధించిందచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.

## రూ.4 లక్షలు సొంత నిధులతో
## అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన నందిగామ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి



**కొత్తూరు మార్చి 05 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండల కేంద్రంలో ఎన్నికల కోడ్ ముందు రూ.4 లక్షల రూపాయలతో అండర్ డ్రైనేజీ పనులను ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో అభివృద్ధికి ప్రజలు అందరూ సహకరించాలని అన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.

## ద్వాదశ జ్యోతిర్లింగ మహపడి పూజ
## శివస్వాముల ఇరుముడి కార్యక్రమంలలో సిఎల్ శ్రీనివాస్ యాదవ్



**(ప్రజా జ్యోతి మార్చు05/ తలకొండపల్లి)** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో శివస్వాములు 41 రోజులు మండల దీక్ష పూర్తిచేసుకుని ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ద్వాదశ జ్యోతిర్లింగాల మహాపడి పూజ కార్యక్రమం శివస్వాములు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని స్వామి వారికి అభిషేకం చేసి పడిపూజ కార్యక్రమంలో పాల్గొని 5,000 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల బాలకుమార్ గౌడ్ స్వామి,జంగయ్య స్వామి,నారాయణ స్వామి,రమేష్ స్వామి,బాలకృష్ణ గౌడ్ స్వామి,నర్సింహ స్వామి,మహేందర్ గౌడ్ స్వామి,రామకృష్ణ స్వామి,మహేష్ స్వామి,దినేష్ స్వామి,శివ స్వామి,అభినవ్ గౌడ్ స్వామి,ప్రభాకర్ స్వామి,అయోధ్య స్వామి,కృష్ణయ్య స్వామి,నర్సింహ స్వామి,ప్రశాంత్ స్వామి, శేఖర్ గౌడ్,బ్రహ్మచారి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జోగులాంబ రెసిడెన్సి (లాడ్జి)
## ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**నందిగామ, మార్చి 05(ప్రజాజ్యోతి):** ఫరూక్ నగర్ మండలం జోగమ్మ గూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ జోగులాంబ రెసిడెన్సి (లాడ్జి)ని మంగళవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొని యజమాని పుంటికూర జయంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిధులను ఆయన శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, చక్రం రెడ్డి, మోహన్ రెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో అన్నప్రసాదం

– సహాయ దాతగా తన వంతుగా పాల్గొన్న దోకురు ప్రభాకర్ రెడ్డి





**(ప్రజా జ్యోతి మార్చు05/ తలకొండపల్లి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి పల్లకి సేవ, మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న అన్న ప్రసాదం (అన్నదాత) తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి దంపతులు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త జి శ్రీనివాస్ మూర్తి ,ఎంపీటీసీ మల్లెకేడి అంబాజీ, సింగల్ విండో వైస్ చైర్మన్ కూన రవికుమార్, మాజీ సర్పంచ్లు సంగీత శ్రీనివాస్ యాదవ్,ఎం.శ్యామ్ సుందర్ రెడ్డి, వరలక్ష్మి రాజేందర్రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ లు బోయ నర్సింహులు,ఎం. ఏ.అజీజ్ ,అయిల్ అంజయ్య గౌడ్ చర్ల వెంకట్ రెడ్డి,అశోక్ బాబు, కృష్ణయ్య గౌడ్,కే యాదగిరి రెడ్డి,ద్యాపా తిరుపతిరెడ్డి,రవీందర్ రెడ్డి, పాత్రికేయులు సిహెచ్ విష్ణువర్ధన్ యాదవ్, జీ.విజయ్ కుమార్ యాదవ్, స్.శ్రీనివాస్ గుప్తా, ఎస్ భాస్కర్,ఎస్ విజయ్ కుమార్, బి బాలస్వామి, వద్దే రాజు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు మహిళలు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేశారు వారితో పాటు తదితరులు పాల్గొన్నారు

# చేవెళ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల మార్చి 05(ప్రజా జ్యోతి): చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మంగళవారం సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చేవెళ్ల కు మంజూరైన సి డి సి నిధులు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరానన్నారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తాన్నన్నారు. చేవెళ్ల ప్రాంత అభివృద్ధి కొరకే సీఎంను కలిశానని ఇందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని ఎమ్మెల్యే యాదయ్య తెలియజేశారు.

# వేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి బ్రహమోత్సవాలు





(ప్రజా జ్యోతి మార్చు05/ తలకొండపల్లి) కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి బ్రహమోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధాన ధర్మకర్త శ్రీ గూడా యాదగిరి నరసింహ శర్మ,ఆలయ నిర్మాణ కర్త శ్రీ గూడా శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో మొదటి రోజు గ్రామ పురవీధుల్లో ఉత్సవాల ఊరేగింపు గణపతి పూజ స్వామి వారికి అభిషేకం హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వెల్జాల్ మాజీ సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ అన్న దాత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. డోకురి ప్రభాకర్ రెడ్డి దంపతులు, ఎంపీటీసీ అంబాజీ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కూన రవి,మాజీ ఉ ప్ప సర్పంచ్ అజీజ్,రైతు బంధు అధ్యక్షుడు.నరేందర్ గౌడ్,చర్ల వెంకటరెడ్డి, పొద్దుటూరు అశోక్, తిరుపతి రెడ్డి ,యెన్నం వెంకటరెడ్డి,విజయ్ కుమార్, నరసింహ,శ్రీరామ్,సుధాకర్,భాస్కర్ ,మహేష్, రాజేందర్ రెడ్డి, లింగం,కృష్ణయ్య , రవి ,మల్లేష్ ,గ్రామస్తులు, భక్తులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక పనితీరు కనబర్చిన హిల్టన్ మెటల్ ఫోర్జింగ్ లిమిటెడ్




హైదరాబాద్, మార్చి 05 (ప్రజా జ్యోతి) : స్టీల్ ఫోర్జింగ్ పరిశ్రమలో ప్రముఖ తయారీదారు, పంపిణీదారు అయిన హిల్టన్ మెటల్ ఫోర్జింగ్ లిమిటెడ్, రైల్వే ఫోర్డ్ వ్యాగన్ వీల్ వంటి ఉత్పత్తులలో అద్భుతమైన పనితీరు కనబరిచిందని హిల్టన్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి యువరాజ్ మల్ హోత్రా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైల్వే ఫోర్డ్ వ్యాగన్ వీల్ కోసం కంపెనీ పెద్ద వ్యాపారాన్ని ఆశిస్తోంది. సంవత్సరానికి 48,000 వీల్స్ తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. రీప్లేస్మెంట్ మార్కెట్లో పెరుగుతున్న డిమాండును తీర్చాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. సమీప భవిష్యత్తులో టెండర్ల ద్వారా పెద్ద రైల్వే ఫోర్డ్ వ్యాగన్ వీల్ ఆర్డర్లను దక్కించు కునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.

# పైప్లైన్ పనులు పునరుద్ధించి రోడ్డు నిర్మాణం చేపట్టాలి

– సంబంధిత అధికారులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలు



కూకట్ పల్లి, మార్చి 05 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి పరిధిలోని శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్ రోడ్డు పనులు జరుగుతుండగా పైప్ లైన్ నిర్మాణం దెబ్బతినడంవల్ల మంగళవారం ఆ ప్రాంతాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన నిర్మాణ పనులు జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని అలాగే దెబ్బతిన్న పైప్లైన్ కూడా పునరుద్ధరించి తిరిగి రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు వడ్డేపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం ఆలయాల అభివృద్ధికి కృషి

– బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



కూకట్పల్లి, మార్చి 05 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ప్రభాకర్ రెడ్డి నగర్ లో గల శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం ఆవరణలో మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు తన తండ్రి కీర్తిశేషులు వడ్డేపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం బోరు వేయించి మోటార్ బిగించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బోరును ప్రారంభించారు. అనంతరం ఆలయ పునఃనిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి వడ్డేపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం దేవాలయాలకు సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని, ఆంజనేయ దేవాలయానికి కూడా తనవంతు సహాయాన్ని అందిస్తానని తెలిపారు. అనంతరం ప్రభాకర్ నగర్ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబ్దుల్ బాకీ, సెక్రటరీ దత్తు, సాగర్, రాంరెడ్డి, విష్ణు, శ్రీనివాస్, రాంచందర్, లింగం, గోపాలకృష్ణ, విశ్వనాథం, అబ్దుల్ కాలమ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ అసోసియేషన్లు కాలనీల అభివృద్ధికి పట్టుకొమ్మలు

– దిల్ ఖుష్ నగర్ నూతన కమిటీ సభ్యులకు కార్పొరేటర్ రవీందర్ రెడ్డి సత్కారం



బాలానగర్, మార్చి 05 (ప్రజా జ్యోతి) : కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం వలన కాలనీ అభివృద్ధికి పాటుపడతారని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని దిల్ ఖుష్ నగర్ ఎన్నికలు ఈ నెల 3వ తారీఖున నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం నూతన కమిటీ సభ్యులు బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కార్పొరేటర్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాదర్ కు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నూతన కమిటీ సభ్యులకు సూచిస్తూ కాలనీలో దాదాపు అభివృద్ధి పనులు పూర్తి కావడం జరిగిందని ఇంకా మీదృష్టిలో మిగిలి ఉన్న పనులు ఏమైనా ఉన్న దానికి పూర్తి సహాయసాకారాలు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన నూతన కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా, దిల్ కుష్ నగర్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సలీం, నాయకులు మొహమ్మద్ సలావుద్దీన్, ముఖ్తార్, రాజుకుమార్, మొహమ్మద్ తౌఫిక్, సలీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్ఎస్ఎఫ్ సహకారంతో గృహ నిర్మాణానికి ఆర్థిక సాయం

– వృద్ధురాలికి సాయం అందజేసిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

– సాయం కోసం బిఎస్ఎస్ఎఫ్ దృష్టికి తీసుకెళ్లిన పీఈటి సాబెర్

– నిరుపేదలకు బిఎస్ఎస్ఎఫ్ సేవలు అభినందనీయం



యాచారం, మార్చి 05 (ప్రజాజ్యోతి): అర్ధాంతరంగా నిలిచిపోయిన గృహ నిర్మాణానికి బిఎస్ఎస్ఎఫ్ సంస్థ సహకారంతో సమకూర్చిన ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి నిరుపేద వృద్ధురాలికి అందజేశారు. మండల పరిధిలోని చింతపట్ల కు చెందిన కోలుగురు యాదమ్మ ఉండడానికి గృహ వసతి లేకపోవడంతో చాలా కాలం నుంచి ఇతరుల ఇళ్లల్లో తలదాచుకుంటుంది. ఈ క్రమంలో తనకు లభించే పింఛన్ డబ్బులు, దాతలు, బంధుమిత్రులు సహకారంతో ఏడాది క్రితం గృహ నిర్మాణం ప్రారంభించింది. అయితే సరిపడా డబ్బులు లేకపోవడంతో గృహ నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడంతో గృహ నిర్మాణ విషయం తెలుసుకున్న మన ఊరు మనబడి వ్యవస్థాపకులు, పీఈటి సాబెర్ విషయాన్ని భారత్ సేవా సహకార ఫోరం (బిఎస్ఎస్ఎఫ్) చైర్మన్, మాస్ మ్యాన్ ఆఫ్ ద ఇండియా అవార్డు గ్రహీత బసవరాజు శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వృద్ధురాలి గృహ నిర్మాణానికి రూ. 25 వేల ఆర్థిక సహకారం సమకూర్చగా మంగళవారం నాగోల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని తన చేతులమీదుగా వృద్ధురాలికి ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపేణా అందజేశారు. బిఎస్-ఎస్ఎఫ్ సంస్థ నిరుపేదలను గుర్తించి చైర్మన్ బసవరాజు ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమని వృద్ధురాలి విషయాన్ని సాబెర్ బిఎస్ఎస్ఎఫ్ దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సహాయాన్ని సమకూర్చడంలో చేసిన కృషిని ఎమ్మెల్యే అభినందించారు. కరోనా సమయంలో బిఎస్ఎస్ఎఫ్ సంస్థ చేసిన సహకారం మ-రువలేనిదని సాబెర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, సుధాకర్ శర్మ, ఇంద్రకరణ్ రెడ్డి, సంస్థ సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ సిఐ వెంకటరమణా రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు




**చేవెళ్ల మార్చి 05(ప్రజా జ్యోతి):** అత్తాపూర్ పోలీస్ స్టేషన్లో సిఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకట రమణారెడ్డిని అత్తాపూర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి సాయి యాదవ్ చేవెళ్ల వాస్తవం రిపోర్టర్ గొంగుపల్లి శ్రీపాల్ పవన్ యాదవ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. శాంతి భద్రత పరిరక్షణలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## ఒక కిలో మీటరు మేర సున్నం చెరువు ను కబ్జా చేసిన భూభాకసురుడు

– చెరువు కబ్జా జరుగుతున్న చోద్యం

చూస్తూ ప్రేక్షక పాత్ర పోషించిన ఇరిగేషన్, రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులు

– కబ్జా జరిగిన చెరువు ను వెంటనే పునరుద్ధరించి అక్రమ కట్టడాలు కూలగొట్టి చెరువును సంరక్షించాలి

– కబ్జా దారుల పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి,మార్చ్05(ప్రజాజ్యోతి):** మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ లో గల సున్నం చెరువు కబ్జాకు గురి అవుతున్న విషయం తెలుసుకోని ఇరిగేషన్,రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులు,టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సున్నం చెరువు పరిధిలోని ఎఫ్ టి ఎన్, బఫర్ జోన్ లో సర్వే నంబర్16 లో మట్టి తో పూడ్చి అక్రమంగా ప్రహరి గోడలు నిర్మించి, అక్రమ కట్టడాలు చేస్తున్న భూ కబ్జాదారుల పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని,తక్షణ చర్యలు తీసుకొని చెరువును పరిరక్షించాలని మనవి. రెవెన్యూ ,ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో చెరువు కబ్జాకు గురి అవుతుంది. అని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పార్లమెంట్ సభ్యుని గా,ప్రతిపక్ష నేత గా ఉన్న సమయంలో చెరువు ను సందర్శించి,చెరువు కబ్జాల నుండి కాపాడాలని కఠిన చర్యలు తీసుకోవాలని కోరగా నేటి వరకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అని, భూకబ్జాదారులు పెట్రేగిపోతున్నారు అని . కావున భూ కబ్జాదారుల పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను. చెరువు ను పరిరక్షించాలని ,చెరువులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని , కబ్జాలకు పాల్పడుతున్న ఎంతటి వారైన ఉపేక్షించే ప్రసక్తే లేదు అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. సున్నం చెరువు ఎఫ్టీఎల్ పరిదిలో జరుగుతున్న నిర్మాణాలను వెంటనే కూల్చి వేయాలి.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ సీఈ, సైబరాబాద్ సీపీ లకు లెటర్ రాశా...భూకబ్జాదారులు తప్పుడు పత్రాలతో కబ్జా లకు పాల్పడుతున్నారు..గత ప్రభుత్వం ఉన్నప్పుడు చెరువులకు ఫెన్సింగ్ లు వేసి కాపాడినం అని, జైహింద్ రెడ్డి అనే వ్యక్తి తప్పుడు పత్రాలతో చెరువు ను కబ్జా చేసిండు, భూకబ్జా దారుల పై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. చెరువును గతంలో మట్టి తో పూడ్చినప్పుడు అప్పటి ఎమ్మార్వో ,అధికారులు అందరూ కలిసి పూడ్చిన మట్టిని జెసిబి ల సహాయం తో తీసివేసి చెరువును పరిరక్షించామని,ఎన్నికల సమయంలో ఇదే అదునుగా భావించి కబ్జాదారుల ప్రహరి గోడలు,చెట్లు పెంచడం ,నిర్మాణం పనులు చెప్పటి చెరువును కబ్జా చేయడం జరిగినది అని,అప్పట్లో రోడ్డు వేయడానికి ఇరిగేషన్ అధికారులు అనుమతి ఇవ్వలేదు కానీ ఇపుడు ఏకంగా చేరువునే పూడ్చివేయడానికి అనుమతి ఎలా ఇచ్చారు అని అధికారులను అడుగుతున్నాను అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.చెరువులను కాపాడాల్సిన వారే బక్షిస్తే ఎట్లా అని,చెరువులు కాల్వలు,నాళాలు పూడ్చుకుంటు పోతే భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తుతుంది అని ,ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిన వారిమి అవుతామని, బాధ్యతతో చెరువులను సంరక్షించాలి అని,ఇది మన అందరి బాధ్యత అని ,ఫెన్సింగ్ ఉన్న,హద్దులను తొలగించి యథేచ్ఛగా చేరువు ను మట్టి తో నింపి కబ్జాకు పాల్పడినరు అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.సున్నం చెరువు కబ్జాకు పాల్పడిన ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తి లేదు అని ,కఠిన చర్యలను తీసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఇకనైనా అధికారులు మేల్కొని అక్రమ కట్టడాలు కూల్చివేసి చెరువును యథాస్థితికి తీసుకురావాలని చెరువును పూర్తి స్థాయిలో పునరుద్ధరించి చెరువు చుట్టూ ఫెన్సిగ్ వేసి చెరువు మళ్ళీ కబ్జాకు గురి కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ నరేందర్, ఏఈ లక్ష్మీ నారాయణ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,టౌన్ ప్లానింగ్ ఏసీపీ రాజ్ కుమార్,జిహెచ్ఎంసి అధికారులు డిఈ ఆనంద్, ఏ ఈ రంజిత్ మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు సహదేవ్,సాయి,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యెన్కెపల్లిలో రూ.ఐదు లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం



**మొయినాబాద్, మార్చ్ 5 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండలంలోని యెన్కెపల్లి గ్రామంలో ఎన్ఆర్జిఎస్ నిధులు రూ. ఐదు లక్షల వ్యయంతో సీసీ రోడ్డు మంగళవారం వేశారు. మాజీ సర్పంచ్ చందన చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ రమేష్, ఫిషెర్మెన్ కమిటీ అధ్యక్షులు, తలారి బిక్షపతి ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ వెంకటమ్మ, శ్రీశైలం, శివ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేష్ .ఎండి మహమ్మద్ , విజయ్ కుమార్.డప్పు శివ, జెల్లెల్ల శివ, చాకలి మల్లేష్, కావలి శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధికి తోడ్పడే నూతన ఆవిష్కరణలు రావాలి

– కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎన్ రమణ

– ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సాంకేతిక విద్యార్థుల కన్వెన్షన్

– సాంకేతిక విద్యారంగ అభివృద్ధికై పలు తీర్మానాలు



**ఇబ్రహీంపట్నం, మార్చి 05 (ప్రజాజ్యోతి):** వికె కన్వెన్షన్ హాల్ లో (ఎస్ఎఫ్ఐ), తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యార్థుల కన్వెన్షన్ నిర్వహించారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలు గల జెండాను ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి శంకర్ ఆవిష్కరించారు. కన్వెన్షన్ కు ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ ఎన్ రమణ హాజరైయ్యారు. భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి సమాజాభివృద్ధిలో టెక్నాలజీ పాత్ర, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అనే అంశంపై మాట్లాడారు. సమాజాభివృద్ధికి తోడ్పడే నూతన ఆవిష్కరణలు రావాలని, కొన్ని దశాబ్దాల కాలంలోనే ఆధునిక నూతన ప్రపంచ ఆవిష్కరణలలో టెక్నాలజీ పోషించిన పాత్ర విశేషమైనదన్నారు. టెక్నాలజీ మరింత వేగంగా అభివృద్ధి చెందుతోందనీ, పెట్టుబడిదారులు టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించుకొని లాభాలు గడిస్తున్నారనీ సెల్ ఫోన్ నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు టెక్నాలజీ పురోగతేనని అన్నారు. టెక్నాలజీ అందించిన ఫలాలు అనేకమని కొన్ని దుష్పరిణామాలు కూడా సంభవిస్తాయనీ వీటిని కట్టడి చేయవలసిన బాధ్యత మనదే అన్నారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర సాంకేతిక విద్యారంగ ఎదుర్కొంటున్న అనేక అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపామనీ, సాంకేతిక విద్యార్థులకు సకాలంలో స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలనీ, సాంకేతిక విద్యాలయాల్లో అనుభవజ్ఞులైన సిబ్బందిని నియమించాలని, ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో డొనేషన్లు ,క్యాపిటేషన్ ఫీజులు నియంత్రించాలనీ, ప్రతీ జిల్లాలో ఇంజినీరింగ్ కళాశాల, నియోజకవర్గ కేంద్రాల్లో పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేయాలని పలు అంశాలపై తీర్మానాలు చేసినట్లు తెలిపారు. సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యురాలు మమత, రాష్ట్ర సహాయ కార్యదర్శులు దామెర కిరణ్, బి వీరభద్రం, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రణయ్,భరత్, వినయ్,లక్ష్మణ్ జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

– డిఆర్డిఓ పిడికి వ్యకాసం జిల్లా నాయకుల వినతి



**యాచారం, మార్చి 05 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ పథకం ద్వారా పనులు నిర్వహిస్తున్న కూలీల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం డిఆర్డిఓ పిడి ఆశలతకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి అంజయ్య కే జగన్ ఇతరులు వినతి అందజేశారు. అంజయ్య, జగన్ మాట్లాడుతూ.. ఎండల తీవ్రత దృష్ట్యా కూలీలకు ఉదయం వేళ మాత్రమే పని కల్పించాలని కొలతలతో నిమిత్తం లేకుండా కూలి చెల్లించాలని చేసిన పనికి క్రమం తప్పకుండా పేస్లిపులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేల గట్టిగా ఉన్నందున తేలికపాటి పనులు కల్పించాలని పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు నీళు ,, నీడ కల్పన, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. కొలతలు లేకుండా రూ. 800 చెల్లించాలని పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయడంతో పాటు ఇతర సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ జంగయ్య, నాయకులు బుగ్గ రాములు, చరణ్, శ్రీకాంత్ వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ వార్డ్ నెంబర్ వీరమోని వెంకటేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

– కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్



**నందిగామ, మార్చి 05(ప్రజాజ్యోతి):** కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని మాదారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ వార్డ్ నెంబర్ వెంకటేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేయించి పూలమాలలతో ఘనంగా సన్మానించిన కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, కౌన్సిలర్ సోమ్లా నాయక్, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ గౌడ్, కొత్తూరు మాజీ ఎంపిటిసి మాదారం అనురాధ కృష్ణ గౌడ్, ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాదారం పరంధాములు గౌడ్, వీరమోని శ్రీను, ఎండి ఆసిన్, దాన షాప్ నవీన్ గౌడ్, కోడిచెర్ల శ్రీనివాస్, ఎలక్ట్రీషన్ బాలు గౌడ్, డ్రైవర్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభం పై నుండి పడిన కార్మికునికి ఆర్థిక సాయం

- సాయం అందజేసిన తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శి
- ప్రమాదానికి గురైన జిపి కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- సిఐటియు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ



**ఇబ్రహీంపట్నం, మార్చి 05 (ప్రజాజ్యోతి):** లోయపల్లిలో వీది లైట్లు వేస్తూ గ్రామపంచాయతీ కార్మికుడు రమేష్ ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం పై నుంచి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. గాయలపాలైన రమేష్ ను మంచాల తహసిల్దార్ ఎంపివి ప్రసాద్ రావు, పంచాయతీ కార్యదర్శి శోభ పరామర్శించి గ్రామపంచాయతీ ద్వారా తాత్కాలిక సాయం కింద రూ. 10 వేలు, తహసిల్దార్ వ్యక్తిగతంగా రూ. 5 వేలు రమేష్ కుటుంబీకులకు అందజేశారు. సిఐటియు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ.. గాయపడిన రమేష్ ను ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారని ఇందుకు రూ. 80 వేలు ఖర్చయ్యిందని సిఐటియు తరపున విషయాన్ని అధికారులతో మాట్లాడడంతో తాత్కాలిక సాయం అందజేశారని పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన జీపీ కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలని రమేష్ పూర్తి చికిత్సకు అయిన ఖర్చులు ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# దేవాలయ ప్రాంగణంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేణు రెడ్డి



**(ప్రజా జ్యోతి మార్చ్05/ తలకొండపల్లి) :**తలకొండపల్లి మండల పరిధి గట్టిపల్లి గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా గట్టు ఇప్పలపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర సామి దేవాలయం బ్రహ్మంగారి గుడి సామి వాళ్ళ గుడి ప్రాంగణంలో స్వామి వారి కళ్యాణము,బ్రహ్మోత్సవాలు తేదీ 7/3/2024/రోజున ఉదయం 7.30 నిమిషాలకు పూజా కార్యక్రమ్ం అభిషేకము సాయంత్రం 5 గంటలకు బండ్లు తిరుగుట మరుసటి రోజు ఉదయం 8 గంటలకు అభిషేకం తదుపరి ఉత్సవమూర్తుల ఊరోగింపు కార్యక్రమం తదుపరి 10.15 గంటలకు బ్రహ్మంగారి కళ్యాణము తదుపరి 12 గంటల 12 నిమిషాలకు శివ కళ్యాణము జరుగును కనుక గ్రామ పెద్దలు గ్రామ భక్తులు చిన్నలు పెద్దలు అందరూ పెద్ద ఎత్తున శివాలయము మెదక్ పల్లి రోడ్డు అక్కడికి గ్రామ ప్రజలందరూ వచ్చి కళ్యాణములను తిలకించగలరని మా యొక్క మనవి కనుక గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనగలరు. గట్టుపల్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేన్ రెడ్డి సూచించారు

## పెత్తందార్ల నుంచి పేదలను
# కాపాడుతానంటున్న కాంగ్రెస్ యువ నేత బక్కని కుమార్

- డబుల్ బెడ్రూం ఇండ్ల అవకతవకలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితులు



**కీసర మండల చీర్యాల్ మార్చి 05:** 2020సంవత్సరంలో అప్పటి మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ఇచ్చిన 40 డబుల్ బెడ్రూం ఇండ్ల డ్రాలో అవకతవకలు జరిగాయని నాటి నుండి నేటి వరకు నిరంతరాయంగా పోరాడుతున్న పేదలు. అప్పటి ఎంపీ నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కలిసి జరిగిన అన్యాయాన్ని వివరించారు ఆసందర్భానీ గుర్తుచేస్తూ నేటివరకు ఎన్నో ఆశలు పెట్టుకున్న కడుపేదవారికి గూడు కల్పించాలని 4ఏండ్లుగా పోరాడుతున్నారంటే బహుశా గ్రామచరిత్రలో ఇదో అద్భుతపోరాటంగా నిలిచిపోతుంది. కుమిలిపోతున్నారు బాధిత లబ్ధిదారులు. 116 మందితో లిస్టు వెలువడగా 61మంది కొత్తలిస్టుతో తహశీల్దారు వచ్చారు. రాత్రికి రాత్రే లిస్టులో ఉన్న పేర్లను మార్చి తమ అనుకూల మైన వారికి, ఒకే ఇంట్లో ముగ్గురు అన్నదమ్ములు, బి సి ఐతే ఎస్ అని, రైతు బంధు పడుతున్నవారికి, (దివంగత) నాగరాజు రిజక్ట్ చేసిన లిస్టులో నుంచి ఇండ్లు ఉన్నవారికి ప్రతిష్టాత్మక ఇండ్లను కట్టబెట్టారు స్థానిక లీడర్లు. ఇదేమని ప్రశ్నించగా చనిపోయిన ఎం ఆర్ ఓ నాగరాజు మీద నెడుతూ 4యేండ్లు కాలయాపన చేసిన మాజీ తహశీల్దార్ గౌరి వస్థల. కలెక్టర్ చెప్పిన, డి ఆర్ ఓ, ఆర్ డి ఓ, చివరకు గ్రామసభ తీర్మానాలు సమర్పించిన చలనం లేకుండా పేదల ఉసురు తీశారు. చివరకు హై కోర్టుకు వెళ్లిన భయపడలేదు మాజీ తహశీల్దార్ గౌరీ వస్తల ధర్నాలు, దీక్షలు చేస్తే అయ్యా మాజీ మంత్రితో మీఊరి లీడర్ ఫోన్ చేయిస్తున్నారు. నేనేమి చేయాలి అంటూ ట్రాన్సుర్ అయ్యారు. మరి ఆ అపర చాణుక్యుడు ఇంత ఉసురు తీసెబాదులు ఇయ్యమ్ అంటే అయిపోవుగా వారంలో ఇష్టం, నెలలో ఇష్టం అంటూ పిచ్చివారిని చేస్తూ ఆనందించారు సదురు లీడర్లు.మరి మాలాంటి తల్లులు లేరా, మాలాంటి అక్కచెల్లెమ్మలు లేరా అని రోదించిన సందర్భాలు ఎన్నో. దీనికి ఒకటే పరిష్కారం డబ్బులు ఏ లీడరుకు ఇచ్చారో వారిదగ్గర వసూలు చేసుకుంటేనే ఈ పేదల కళకళ తగ్గుతది. లేదంటే సి బి ఐ ఎంక్వైరీ చేసి దోషులు ఎంతటి వారైనా జైలుకు పంపిస్తే సమస్యకు పరిష్కారం అందుతుంది అని అభిప్రయపడుతున్నారు. కేవలం 21మందికి న్యాయం చేయలేనోళ్లు, దొంగలకు సద్ది కట్టే నాయకులకు రాజకీయ భవిషత్తు ఉండొద్దని కోరుచున్నాను. కనీసం డబుల్ బెడ్రూం ఇండ్లకు ఆనుకొని ఉన్న, పి టి ఓ కింద తీసుకున్న ఆనాటి ఇందిరమ్మ ప్లాట్లను ఈ బాధితులకు కేటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న ఇందిరమ్మ ఇండ్ల స్కీములో అర్హులు అవుతారని ప్రాధేయవుడుతున్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ పెద్దమనసు చేసుకొని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. తోటకూర జంగయ్య ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం దయతలచి పేదలకు ఇండ్లు ఇవ్వడమా లేక ప్రత్యామ్నాయంగా ఇందిరమ్మ ప్లాట్లను ఇవ్వడమా అనేది తేల్చాలని వినయంగా ప్రాధేయపడుతున్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల బిల్లులను వెంటనే చెల్లించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీను నాయక్




**నందిగామ, మార్చి 05(ప్రజాజ్యోతి):** షాద్ నగర్ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ఇన్చార్జి పి.శ్రీను నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు ఫరూఖ్ నగర్ మండలం చిలకమర్రి గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తున్న పని ప్రదేశాన్ని సందర్శించారు. అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి కూలీలుగా పనిచేస్తున్న వారికి వారం వారం పే స్లిప్పులు ఇయ్యాలని పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మెడికల్ కిట్టు అందుబాటులో వుండాలని పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు నీళ్లు నీడ కల్పించాలనీ ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉదయం పూట పోటో తీయడం వలన ఉదయం 1 -30బీ గంట నిముషాలు లేటు ఐయ్యి ఎండలో పని చేస్తున్నారు. కాబటి ఫొటో తీసే విధానం రద్దు చేయాలి .కొలతలు లేకుండ రోజు కులీ 800 రూపాయలు ఇయ్యాలని . నేల గట్టిగా వున్నందున తేలికపాటి పనులు కల్పించాలని . ఎండలు తీవ్రంగా వున్నందున ఉదయం పూట మాత్రమె పని కల్పించాలని . గ్రూపులు పర్మినెంట్ చేయాలని. ప్రతి ఒక్కరి కూలి మేజర్ మెంటు ప్రకారం ఎవరి కులీ డబ్బులు వారికి చెల్లించాలనీ.ధరకాస్తు పెట్టుకున్న ప్రతీ కులికి పని కల్పించాలనీ . ప్రతి కూలికి పనిముట్లు ఇయ్యలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు శేఖర్, యాదయ్య, మల్లయ్య,బాలమణి,చెన్నమ్మ, శివకుమార్,నరసమ్మ, రాజు, బాలమ్మ, కృష్ణమ్మ, వీరమ్మ, బాలమణి, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు సైకిళ్ళు అందజేసిన కాంగ్రెస్ నాయకురాలు ఈగ శ్వేతా రాజు



**దమ్మాయిగూడ మున్సిపాలిటీ మార్చి 05 :** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో ఎన్ ఐ ఎమ్ హెచ్ సహకారంతో మున్సిపాలిటీ కాంగ్రెస్ మహిళ ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేతా రాజు ఆధ్వర్యంలో వికలాంగులకు సతీష్ , వెంకటేష్ లకు మూడు చక్రాల వాహనాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలోని నివసిస్తున్న వికలాంగులు, అంధులు, ముగా, వినికిడి సమస్యలు, మొదలగు లోపాలు గల వికలాంగులకు మూడు చక్రాల వాహనాలను, వినికిడి మిషన్ లను అందించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మయిగూడ మున్సిపాలిటీ మహిళా నాయకురాలు గుజ్జుక నర్మద పరుశురాం, మైనార్టీ అధ్యక్షులు యూనిస్ బాయ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముబారక్, మహిళా నాయకురాల్లు భారతి, దర్శిని, సైదా, నందిని, మనోహర్ నాగరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల డివిజన్‌లో పోలియో సక్సెస్

- డిప్యూటీ డిఎంహెచ్ఓ దామోదర్



**చేవెళ్ల మార్చి 05(ప్రజా జ్యోతి):** చేవెళ్ల డివిజన్ లో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయిందని డిప్యూటీ డిఎంహెచ్వో దామోదర్ తెలిపారు. ఈ సందర్భంగా చేవెళ్ల డిప్యూటీ డిఎంహెచ్ఓ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... చేవెళ్ల డివిజన్ లోని ఆలూరు చందనవెల్లి, మొయినాబాద్ షాబాద్, శంకర్పల్లి, టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మార్చి 3 నుంచి మంగళవారం సాయంత్రం వరకు అన్ని ప్రాథమిక కేంద్రంలో 100% పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయిందని తెలిపారు. పిల్లలకు పోలియో చుకులు వేసి వారి ఆరోగ్య పురోభివృద్ధికి సహకరించిన ఆరోగ్య వైద్యశాఖ వైద్యులకు వైద్య సిబ్బందికి పారామెడికల్ సిబ్బందికి మహిళా శిశు సంక్షేమ శాఖకు విద్యాశాఖకు ఆర్టీసీ వారికి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

- మండల వైద్యాధికారి రాజ్యలక్ష్మి
- 5,919 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు



**యాచారం మార్చి 05 (ప్రజాజ్యోతి):** ఆది, సోమ, మంగళ మూడు రోజుల్లో పల్స్ పోలియో విజయవంతం అయ్యిందని పల్స్ పోలియో ఆదివారంతోపాటు పల్స్ పోలియో చుక్కలు వేయించుకోలేని చిన్నారులకు సోమ, మంగళవారం రెండు రోజులు మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ పల్స్ పోలియో చుక్కలు వేయించామని మండల వైద్యాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. రాజ్యలక్ష్మి పర్యవేక్షణలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆదివారం నిర్దేశించిన పోలింగ్ కేంద్రాల్లో 5606 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయగా మిగిలిన చిన్నారులకు సోమవారం 126, మంగళవారం 187 మొత్తం 5,919 మంది చిన్నారులకు చుక్కలు వేయించామని పేర్కొన్నారు. పల్స్ పోలియో విజయవంతానికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, తల్లిదండ్రులకు రాజ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ప్రభుత్వ విప్ గాదరి కిషోర్‌ని సన్మానించిన జహీరాబాద్ భారత్ రాష్ట్ర సమితి నాయకులు



**జహీరాబాద్, మార్చ్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )** తెలంగాణ విద్యార్థి ఉద్యమ కారుడు , మాజీ ప్రభుత్వ విప్, మాజీ శాసనసభ్యులు తుంగతుర్తి డా.గాదరి కిషోర్ ఒక ప్రైవేట్ ఫంక్షన్ కు జహీరాబాద్ విచ్చేసిన సందర్భంగా బి. ఆర్.ఎస్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గారు తెలంగాణ ఉద్యమ కారులకు తగిన గుర్తింపు ఇచ్చి, గౌరవించారు అని అన్నారు. నాకు మూడుసార్లు పార్టీ పక్షాన ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించారని గుర్తు చేశారు. అవకాశవాదులు అధికారం పదవుల కోసం కష్ట కాలంలో పార్టీని వీడు తున్నారు అని అన్నారు.. రాబోయే రోజుల్లో అధికారం మనదే రాబోతుంది ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ, బి. ఆర్.ఎస్ సీనియర్ నాయకులు, మాజీ నామ రవి కిరణ్, దిడిగి మాజీ సర్పంచ్ కరణ్ రాజ్,రమేష్ బాబు గొల్ల కురుమ సంగం తాలూకా అధ్యక్షుడు, గొల్ల కురుమ సంగం నాయకులు రాజా రమేష్, డా.పెద్దగొల్ల నారాయణ, శ్రీనివాస్, శివన్న, నరేష్ రెడ్డి, మొహమ్మద్ ఫహీం ,తదితరులు పాల్గొన్నారు.

# పిట్టలవాడకు తీరిన నీటి కొరత



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** కొండపాక మండలం దమ్మకపల్లి గ్రామపంచాయతీ పరిధి పిట్టలవాడలో నీటి కొరత ఉందని గ్రామస్థులు ప్రజాపాలనలో ప్రభుత్వానికి వినతి పత్రం అందజేశారు. దీంతో వెంటనే స్పందించిన ప్రభుత్వం వేసవిలో ప్రజల దాహార్తి దృష్టిలో ఉంచుకొని నీటి కొరత ఏర్పడకుండా గ్రామానికి బోరు మంజూరు చేసింది. కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసవి లింగారావు మంగళ వారం కొబ్బరికాయ కొట్టి బోర్ వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ గుగులోతు కవితకు ఘన సన్మానం



**హుస్నాబాద్, మార్చి 05 (ప్రజా జ్యోతి):** అక్కన్నపేట మండలం లోని పెద్ద తండా గ్రామపంచాయతీలోని కోమా– కోబాల్ కుమార్తె, నిరుపేద గిరిజన అమ్మాయి గుగులోతు కవిత సిద్దిపేట జిల్లా కోర్టులో జూనియర్ అసిస్టెంట్ గా పదవీ బాధ్యతలు స్వీకరించినారు. ఈ సందర్భంగా మంగళవారం పెద్ద తండా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోత్ రాంబాబు నాయక్, గుగులోతు భాస్కర్ నాయక్, పెద్ద తండా గ్రామ శాఖ అధ్యక్షులు జోమ్లాల్ నాయక్, నరసింహ నాయక్, తిరుపతి నాయక్, బుక్య కసనా నాయక్, రాజు నాయక్, రవి, రమేష్, నరేందర్, గుగులోతు రమేష్, వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవంను పురస్కరించుకొని క్రీడా పోటీలు



**హుస్నాబాద్, మార్చి 05 (ప్రజా జ్యోతి):** ఈనెల 8న మహిళా దినోత్సవం తోపాటు అదే రోజు శివరాత్రి పండుగ నేపథ్యంలో మహిళా దినోత్సవంను పురస్కరించుకొని బాలవికాస ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. దీనిలో భాగంగానే మంగళవారం తోటపల్లి గ్రామంలో గాంధీనగర్, తోటపల్లి మహిళలు రెండు జట్లులుగా ఏర్పడి కబడ్డీ పోటీలలో పాల్గొన్నారు. పోటీలలో గెలిచిన వారికి కీర్తిశేషులు బంక రాజయ్య పేరు పైన బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్స్, తోటపల్లి, గాంధీనగర్ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ రమేష్ కు సీపీఐ నాయకుల సన్మానం



**చేర్యాల ప్రజాజ్యోతి :** చేర్యాల మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన తన్నీరు రమేష్ ను మంగళవారం సీపీఐ చేర్యాల మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. చేర్యాల పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. పట్టణ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుదామని, పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సీపీఐ మండల సహాయ కార్యదర్శి బండారి సిద్దయ్య, సీపీఐ డివిజన్ కమిటీ సభ్యుడు జంగిలి యాదగిరి, సీపీఐ మాజీ పట్టణ కార్యదర్శి బండ్ల వెంకటయ్య, ఎగుర్ల ఎల్లయ్య, శెట్టే అంజయ్య, పాల్గొన్నారు.

## కాలువల పనులు అడ్డుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### – కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



**చిన్నకోడూర్, మార్చి 5 (ప్రజా జ్యోతి):** కాలువల పనులను బిఆర్ఎస్ పార్టీ నాయకులు అడ్డుకుంటున్నరు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ అన్నారు.పదేళ్లలో పనులు చేయకుండా రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసం మహేందర్ మాట్లాడుతూ గత పది ఏళ్లలో ప్రాజెక్టులు నిర్మించి కాలువలు ఎందుకు తవ్వలేదని ను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలలకి రైతులను రెచ్చగొట్టి రోడ్లపైకి తోలుతున్నాడని మండిపడ్డారు. పదేళ్లలో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల్లో ఎలా చేస్తుందని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకుల వైఫల్యాల వల్ల మండలంలో అనేక సమస్యలు సృష్టించారన్నారు. మండలంలోని మాచాపూర్ ,ఎల్లాయపల్లె ,చౌడారం గ్రామాల్లో కాలువలు నిర్మించకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతుల మధ్యల సమస్యలు సృష్టించి పనులు.నిలిపివేశారన్నారు.ఎక్కువగా కమిషన్లు వచ్చే ప్రదేశాల్లో పనులు చేపట్టి తక్కువ కమిషన్లు వచ్చే ప్రాంతాల్లో పనులుచేయలేదని దుయ్యబట్టారు. నియోజకవర్గంలో రైతులు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తుంటే గతంలో నువ్వు చేసిన అభివృద్ధి పనులు ఎంత బాగున్నాయో రాష్ట్ర ప్రజానీకం గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాన్ని బధనం చేయకుండా ప్రజలకు, రైతులకు మేలు జరిగే విధంగా ప్రభుత్వ సహాయం తో నియోజకవర్గంలో పనులు చేపట్టాలని ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు సంధబోయిన పర్శరాములు, సెక్రటరీ కోరిమి రాజు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుత జయంత్,యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లన్నీ నల్గొండకు తరలిస్తే.. సిద్దిపేట కాంగ్రెస్ పార్టీవైఖరి ఏంటి

**చిన్నకోడూరు ప్రజాజ్యోతి :**సిద్దిపేట బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో మారు మూల ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించినట్లు ఎంపిపి ఉపాధ్యక్షులు కీసరి పాపయ్య తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పడం తప్ప అభివృద్ధి శూన్యమని తెలిపారు . చిన్నకోడూరు మండలం కేంద్రం లో మీడియా సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చిన్న కోడూరు మండల కేంద్రం నుంచి కిష్టాపూరం గ్రామం వరకు 77 కోట్ల నాలుగు వంసల రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. 12 కిలోమీటర్ల మేరకు రోడ్డు బాగుపడుతుంది అని అనుకుంటే ఆశలు నిరాశలు అయినట్లు తెలిపారు. మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సహకారంతో గత ప్రభుత్వంలో 77 కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం 77 కోట్ల రూపాయలు రద్దు చేసినట్లు మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల పట్ల కపట ప్రేమ ఉందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే 77 కోట్ల రూపాయలకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్పు తీసుకొస్తానని రైతులను ఇబ్బంది పెడుతూ ప్రయాణికులను ఇబ్బంది పెడుతూ 77 కోట్ల రూపాయల నిధులు రద్దు చేయడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. ఈ నాలుగు వంసల రోడ్డు నిర్మాణం పూర్తి అయితే ప్రయాణికులకు రైతులకు అటువైపుగా వెళ్తున్న వారందరికీ సులువుగా ఉంటుందని అనుకుంటే ప్రభుత్వం ఇలా చేయడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామచంద్రం మాజీ సర్పంచులు ఎల్లయ్య మహేందర్ మెండయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామంచ రమేష్ శ్రీకాంత్ రాజు కుమారస్వామి పరిసరాములు రామచంద్రం కిష్టయ్య పాల్గొన్నారు.



# దళిత సామాజిక వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలి




**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏఈఓగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మన్నె సత్యనారాయణకు మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు మద్దెల నర్సింలు అభినందనలు తెలియజేశారు. దళిత, సామాజిక ఉద్యమాల్లో అనేక కార్యక్రమాల్లో పాల్గొని బలహీనవర్గాల అభ్యున్నతి కోసం తన వంతు కృషిని అందిస్తూ నాటి ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డిలో సమయంలో ఎస్సీ ఎస్టీ బీసి మైనార్టీ విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్ విషయంలో అన్ని రకాలుగా తన బాధ్యతను నిష్పక్షపాతంగా నాటి నుండి నేటి వరకు అదే స్ఫూర్తితో ముందుకు సాగుతున్న దళిత జాతి ముద్దుబిడ్డ మన్నె సత్యనారాయణకు మాల మహానాడు ఆఫ్ ఇండియా పక్షాన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీరామ్ రెడ్డి, మాల మహానాడు ఆఫ్ ఇండియా సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ సామర్ల గణేష్, నాయకులు పెరుక్కు మధు, సుధాకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్స్ పోటీ పరీక్షల ఉచిత శిక్షణ కు దరఖాస్తు చేసుకోండి

- నేటితో ముగియనున్న దరఖాస్తుల స్వీకరణ
- మార్చి 10వ తేదీన ప్రవేశ పరీక్ష
- జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిని సిహెచ్ కవిత, స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ బండి శ్రీకాంత్

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** గ్రూప్ 1,2,3,4, ఎస్ ఎస్. ఎస్.సి ,ఆర్ ఆర్ బి, బ్యాంకింగ్ ఎస్సై కానిస్టేబుల్ తదితర రాష్ట్ర స్థాయి కేంద్ర స్థాయి ఉద్యోగాల కొరకు టి ఎస్ ఎస్ స్టడీ సర్కిల్లో ఫౌండేషన్ కోర్సు ద్వారా మూడు నెలల పాటు ఉచిత శిక్షణను అందజేస్తున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిని సిహెచ్ కవిత ,స్టడీ సర్కిల్ ఉమ్మడి మెదక్ జిల్లా సంచాలకులు డాక్టర్ బండి శ్రీకాంత్ లు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడారు ఈనెల 6 తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మార్చి 7 నుంచి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మార్చి 10వ తేదీన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు స్థానిక ప్రతిభ డిగ్రీ కళాశాలలో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. అభ్యర్థులకు వచ్చిన మెరిట్ ఆధారంగా 100 మందికి సీట్లు కేటాయించబడతాయని తెలిపారు. మార్చి 18 నుంచి తరగతులు ఐదు నెలల పాటు జరుగుతాయని తెలిపారు. ఆన్లైన్ www.tsstudycircle.co.in లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు తమ కుల, ఆదాయం, పదవ తరగతి, డిగ్రీ, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటో లతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు

# వాసవి మాత ఆలయంలో ఉత్సవాలు



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మూడు రోజులపాటు విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నామని వైశ్య భవన్ అధ్యక్షుడు కట్టు రవీందర్ అన్నారు. ఉత్సవాల కరపత్రాలను మంగళవారం అమ్మవారి ఆలయ సన్నిధిలో ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి భక్తులు తాకిడి పెరిగిందని అందరి సహకారంతో సు విశాలంగా విస్తరించామని చెప్పారు. అందులో భాగంగానే ఆలయ సన్నిధిలో నూతనంగా దేవతామూర్తుల విగ్రహాలను బుధ గురు శుక్రవారాల్లో ప్రతిష్టించనున్నావన్నారు. చాలు భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని తెలిపారు. వేడుకలకు వేలాదిమంది భక్తులు తరలి రానున్నారన్నారు. కార్యక్రమంలో వైశ్య భవన్ ప్రతినిధులు అయిత రత్నాకర్ బుచ్చయ్య శ్రీనివాస్ మోనయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంజుమానే మూహబ్బనే ఉర్దూ ఆధ్వర్యంలో గ్రాండ్ ముషాయిరా

- తరలిరానున్న అంతర్జాతీయ స్థాయి ఉర్దూ కవులు




**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** అంజుమానే మూహబ్బనే ఉర్దూ సంస్థ ఆధ్వర్యంలో గ్రాండ్ ముషాయిరా బుధవారం నిర్వహిస్తున్నామని సంస్థ బాద్యులు అరిఫ్ ముజఫ్ఫార్,సుబ్బుర్ లు తెలిపారు. మంగళవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మిస్కిన్ అహ్మద్ ఆధ్వర్యంలో గత 45 సంవత్సరాల నుండి నుండి ఆనవాయితీ గా వస్తున్న ఉర్దూ కవి సమ్మేళనం సిద్దిపేట లో నిర్వహిస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. బుధవారం రాత్రి 9 గంటల నుండి మదిన ఫంక్షన్ హాల్లో ప్రారంభమయ్యే కార్యక్రమానికి అంతర్జాతీయ స్థాయి ఉర్దూ కవులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో బెహరేయిన్ నుండి అన్వర్ కమాల్, నేపాల్ నుండి సర్వర్ నేపాలీ, కువైట్ నుండి నజనీన్ అలీ నాజ్, జెడ్డా నుండి సమీరా అజీజ్, వివిద రాష్ట్రాల నుండి అహ్మద్ జియా, టీపీకల్ జగిత్యాల్, లతీఫుద్దీన్ లతీఫ్, ఖుర్షిద్ కసర్, తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట కు సంబంధించి చాలా మంది ఉర్దూ కవులు పాల్గొంటారని అభిమానులు, కలకారులు కుల మాతాలకు అతీతంగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో అతీక్ అహ్మద్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లొస్తానని..చెరువులో శవమై

**జగదేవపూర్, మార్చి 5(ప్రజాజ్యోతి):** ఉదయం రేషన్ బియ్యం తీసుకువచ్చి ఇంటిలో పెట్టి మళ్ళొస్తానని చెప్పి వెళ్లిన భర్త గ్రామంలోని చెరువులోని శవమై తెలిన సంఘటన మండలంలోని తిగుల్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై చంద్రమోహన్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎల్లం శివయ్య 58 అనే వ్యక్తి గ్రామంలోని వివిధ రకాల పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈనెల 3న ఉదయం గ్రామంలోని రేషన్ బియ్యం తీసుకువచ్చి ఇంట్లో పెట్టి అనంతరం మళ్లీ వస్తానని చెప్పి వెళ్ళాడు. రాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో గ్రామంలోని బంధువుల దగ్గర సమాచారం కోసం సేకరించిన ఆచూకీ లభ్యం కాలేదు. మంగళవారం ఉదయం గ్రామంలోని మహాసముద్రం వైపు వెళ్లిన ఇద్దరు వ్యక్తులకు చెరువులోని శవం కనిపించడంతో వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించారు. గ్రామస్తులు అనంతరం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని బయటకు తీసి శివయ్య గా గుర్తించారు. అనంతరం పోస్ట్ మార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.

# ఫీల్డ్ ట్రిప్పులో భాగంగా విద్యార్థులకు అవగాహన

**హుస్నాబాద్, మార్చి 05 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మండలం వంగరామయ్యపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు, అయ్యప్ప గుడి, పోలీస్ స్టేషన్, ఐస్ క్రీమ్, స్విమ్మింగ్ పూల్, శుభం గార్డెన్ లను సందర్శించారు. గ్రామ పోలీస్ అధికారి మొగిలి నాయక్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ ను విద్యార్థులు సందర్శించగా వారికి ఎస్సై మహేష్ క్రైమ్స్, ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించారు. జైల్ ను చూపెట్టి, పిల్లల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మార్చి 31 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి యం నాగైలేశ్వర్

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి -05:** మార్చి 31 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువులకై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి యం. నాగైలేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన/చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి



దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,అమెరికా, ఇంగ్లాండ్, స్విడ్జర్లాండ్, కెనడా, న్యూజిలాండ్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు %ప్త్రీజూం:ె/వశ్రీఖఅస్త్రుఖువజూఖంంఎఎ-స్త్రశీజ.ఱఅ% ద్వారా మార్చి 31 లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి

- నేరస్తులకు శిక్షలు పడే విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలి
- ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలి
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :** సిద్ధిపేట పోలీసు కమిషనర్ కార్యాలయంలో మంగళవారం స్టేషన్, రైటర్లకు, టెక్ టీమ్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ మాట్లాడుతూ క్రైమ్ అగ్నిస్ట్ ఉమెన్ ఫోక్సో తదితర కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ వేయాలని సీసీటీఎన్ఎస్ లో చార్జిషీట్ అప్లోడ్ చేయాలని సూచించారు, దొంగతనాల కేసులను త్వరగా చేదించాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి చార్జిషీట్ కోర్టులో దాఖలు చేయాలని సూచించారు, మిస్సింగ్ కేసులలో ఫోటోలు ఏ రోజుకు ఆ రోజు అప్లోడ్ చేయాలని సూచించారు. స్టేషన్ రైటర్లు, టెక్ టీమ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి ఎప్పటికప్పుడు ఏరోజు కారోజు ఫైల్స్ అప్డేట్ చేసుకోవాలని సూచించారు. స్టేషన్ రైటర్, టెక్ టీమ్స్ సిబ్బంది చాలా కీలకమని తెలిపారు. బెస్ట్ పోలీస్ స్టేషన్ ఎంపిక గురించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రస్థాయిలో గుర్తింపు వస్తే రివార్డులు అవార్డులు తప్పకుండా వస్తాయని తెలిపారు. ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ పెట్టి కేసులు లోక్ అదాలత్ లో డిస్పోజల్ చేయాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో చేస్తున్న కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు అప్లోడ్ చేయాలని సూచించారు. ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ 1, పార్ట్ 2, రిమాండ్ డైరీ చార్జిషీట్ ఏరోజుకారోజు అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని తెలిపారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ కేసులలో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చాలా ముఖ్యమని తెలిపారు. క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉంటే నేరస్తులకు శిక్షలు పడే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. స్టేషన్ రైటర్ టెక్ టీం సిబ్బందికి త్వరలో వర్టికల్ వారిగా రివార్డులు అందజేస్తామని తెలిపారు ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధులు నిర్వహిస్తున్నందున అధికారులకు సిబ్బందికి పని భారం మరియు ఒత్తిడి తగ్గుతుందని యుఐ కేసులు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. టార్గెట్ పెట్టిన కేసులను తప్పకుండా పూర్తి చేయాలని తెలిపారు. ఆన్లైన్ లో పెండింగ్ ఉన్న డాటాను వెంటనే పూర్తి చేయాలన్నారు. స్టేషన్, సర్కిల్ రైటర్లు ఎవరు బాధ్యతవారు తెలుసుకొని, ఎవరు చేయవలసినపని వారు పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరికీ రోల్ క్వాలిటీ విధులు నిర్వహించాలన్నారు, కేసులకు సంబంధించిన ప్రతీ డాక్యుమెంట్ ను అప్లోడ్ చేయాలన్నారు, 5%0% ఇంప్లిమెంటేషన్ చేసిన ఫోటోలు సిసిటిఎన్ఎస్ సిస్టం లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి కేసులో స్టేషన్ రైటర్లకు, ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలన్నారు. సిసిటిఎన్ఎస్ సిస్టం లో అప్లోడ్ చేసిన చార్జిషీట్ను సిపి స్థాయి నుండి డీజీపీ స్థాయి అధికారుల వరకు మానిటర్ చేస్తున్నందున ఇన్వెస్టిగేషన్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని తెలిపారు. స్టేషన్ రైటర్లు, సర్కిల్ రైటర్లు ఇరువురు సమన్వయంతో విధులు నిర్వహించి యుఐ కేసులను తగ్గించాలని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఐటీ కోర్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, ఐటీ కోర్ సిబ్బంది శ్రీకాంత్, హరికృష్ణ, స్టేషన్ రైటర్లు టెక్ టీం సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల హక్కులను పరిరక్షించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మార్చి 5, (ప్రజాజ్యోతి):** బాలల హక్కులను అందరూ పరిరక్షించాలని, నేటి బాలలే రేపటి పౌరులు అని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జడ్పి చైర్ పర్సన్ విజయ అధ్యక్షతన జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ బాలల రక్షణ



చట్టాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిరోధానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నేటి బాలలే రేపటి పౌరులని పేర్కొన్నారు. బడీడు పిల్లలందరూ బడికి వెళ్లేలా చూడాలన్నారు. సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పిల్లల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థ, దత్తత, పిల్లల లైంగిక నేరాలు, మత్తు పదార్థాల నియంత్రణ తదితర అంశాలపై కమిటీ సభ్యులతో చర్చించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, చొప్పదండి ఎంపీపీ చిలుక రవీందర్, బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, లేబర్ కమిషనర్ శ్యాముల్ జాన్, డీసీపీఓ శాంత, డిఎల్ఎస్ఎ సీనియర్ అసిస్టెంట్ షీలా రాణి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్, షీ టీం సీఐ శ్రీలత, సీడీపీఓలు, బాలల పరిరక్షణ విభాగం సభ్యులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదమ్ముల మధ్య ఘర్షణ.. తమ్ముని హతమార్చిన అన్న



**కోహెడ, మార్చి 05 (ప్రజా జ్యోతి)** పొత్తులో ఉన్న వ్యవసాయ బావి, మోటర్ స్టార్టర్ వద్ద నీటి వాట విషయంలో.. అన్నదమ్ములిద్దరూ ఘర్షణ పడగా, ఈ దాడిలో ఒకరు మృతి చెందిన ఘటన మంగళవారం సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం మేరకు, వింజపల్లి గ్రామానికి చెందిన అన్నదమ్ములు కొమ్ముల తిరుపతి రెడ్డి, "శ్రీనివాస్ రెడ్డి (మృతుడు)", తండ్రి రాజిరెడ్డి. వ్యవసాయ బావి వద్ద, వీరిద్దరి మధ్య భూ తగదలతో.. గొడవ ఏర్పడింది. ఈ ఘర్షణలో తమ్ముడు శ్రీనివాస్ రెడ్డి పై, అన్న తిరుపతిరెడ్డి గొడ్డలితో దాడి చేయగా శ్రీనివాస్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకోన్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, దర్యాప్తు చేపడుతున్నారు. నిందితుడు తిరుపతిరెడ్డిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మృతుడు శ్రీనివాస్ కి, భార్య ఇద్దరూ పిల్లలున్నారు.

# పంటలు ఎండు పోతున్నాయని
# తాసిల్దార్ దివ్యకు వినితిపత్రం అందజేసిన లింగారెడ్డి పల్లి రైతులు



**రాయపోల్ మార్చి 5 ప్రజాశక్తి** యాసంగి వరి పంటలు ఎండిపోతున్నాయని కొండపోచమ్మ ప్రాజెక్టు కాలువల ద్వారా నీటిని విడుదల చేసి పంటలను రక్షించడానికి రైతులకు సహకారం అందించాలని లింగారెడ్డి పల్లి గ్రామ రైతులు తహసిల్దార్ దివ్యకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగికాలంలో రైతులు పెద్ద ఎత్తున వరి పంటలు సాగు చేస్తున్నారని తీరా చూస్తే పంటలు పూర్తికాకముందే నేటి ఎద్దడితో వరి పంటలు ఎండిపోతున్నాయన్నారు. అలాగే భూగర్భ జల మట్టం తగ్గిపోయి బోర్లు కూడా పోయడం లేదన్నారు. సిద్దిపేట జిల్లాలోని అనంతసాగర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ భారీ ప్రాజెక్టులు ఉన్నప్పటికీ సుక్క నీరురాక వరి పొలాలు బీటలు వారుతున్నాయన్నారు.



కొండపోచమ్మ ప్రాజెక్టు నుంచి రామాయంపేట కెనాల్ ద్వారా రాయపోల్ మండలంలో అంకిరెడ్డిపల్లి, రామారం, గొల్లపల్లి, రాంసాగర్ గ్రామాల చెరువులకు నీటిని తరలించడం జరిగిందని,రాంసాగర్ ఎల్లమ్మ చెరువు నుంచి నీటిని విడుదల చేస్తే లింగారెడ్డి పల్లి విశ్వనాథ చెరువు నిండుతుందని, ఈ చెరువు ద్వారా లింగారెడ్డి పల్లి గ్రామంలో ఎండిపోతున్న వరి పోలాలకు సాగునీరు అందించవచ్చున్నారు. ఎండిపోతున్న పంటలను దృష్టిలో పెట్టుకొని తహసిల్దార్ వెంటనే నీటి విడుదలకు చర్యలు తీసుకో రైతులను ఆదుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి పల్లి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లు ఘనంగా జరిగేలా చూడాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమావేశం



**వేములవాడ, మార్చి 5, (ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రాజన్నఆలయంలో ఆర్డిఓ రాజేశ్వర్, ఈవో కృష్ణ ప్రసాద్ తో చర్చించారు. మహాశివరాత్రి జాతర మహోత్సవాలు గతంలో కంటే ఘనంగా జరగేలా చూడాలని పలు సూచనలు, సలహాలు అందజేశారు. వారి వెంట ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, గోలి శ్రీనివాస్, ఈఓ సిసి శివ సాయి ఉన్నారు.